
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 16, జూలై 2025 | 16 పేజీలు



# నల్గొండను అన్ని రంగాలో నంబర్ వన్‌గా నిలపాలనేది

# నా ధ్యేయం

2వ పేజీలో..

నల్గొండలో ఫార్మసీ కాలేజీ,లా కాలేజీ నా చిరకాల కోరిక

**ముఖ్యమంత్రి సహకారంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవడానికి ప్రయత్నిస్తున్నాం : మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

నల్గొండ .ప్రభాతవార్త .జూలై 15 : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి మహాత్మా గాంధీ యూనివర్సిటీ కాలేజీ .స్కూల్. ఎడ్యుకేషన్‌పై ఆ శాఖ ఉన్నతాధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారునల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్ గా నిలపాలనేదే తన ప్రధాన ధ్యేయమని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మరోమారు స్పష్టం చేశారు.మూడు దశాబ్దాలుగా ఉమ్మడి నల్గొండ ప్రజలు తనను ఆశీర్వదిస్తూ వస్తున్నారని, వారి ఉన్నతి కోసం ఎంత చేసిన తక్కువే అని మంత్రి భావోద్వేగంగా పేర్కొన్నారు.

కట్టుకున్న వాడినే కడతేర్చిన

# కసాయి భార్య

వివాహేతర సంబంధంతో భర్తను హత్య చేయించిన భార్య

సహకరించిన ప్రియుడు, తమ్ముడు

సినీ ఫక్కీలో హత్య.. రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే యత్నం

కేసును చేధించిన పోలీసులు





3వ పేజీలో..

శ్రీశైలం నుండి వరద

# తగ్గుముఖం

**నాగార్జున సాగర్‌కు'కు తగ్గిన వరద**

నాగార్జున సాగర్‌కు'కు తగ్గిన వరద

నాగార్జునసాగర్ ప్రభాతవార్త జులై 15 : ఈ నెల 8న శ్రీశైలం ప్రాజెక్టు గేట్లను తెరిచి దిగువకు నీరు విడుదల చేసిన సీఎం చంద్రబాబు సుంకేసుల, జూరాల నుంచి శ్రీశైలంకు తగ్గిన వరద ప్రవాహం శ్రీశైలం వద్ద ప్రస్తుత నీటిమట్టం 882.50 తగ్గిన వరద ప్రవాహం .. శ్రీశైలం గేట్లు మూసివే కుడి, ఎడమ గట్టు జలవిద్యుత్ వివరాలు లోపలి పేజీల్లో...






# 'పంచాయతీ'కి సన్నద్ధం!

గ్రామాల్లో నెలకొంటున్న ఎన్నికల హడావుడి

ఎన్నికల సిబ్బంది.. డేటా సిద్ధానికి కసరత్తు కలెక్టర్లను ఆదేశించిన ఎన్నికల సంఘం

తిరుమలగిరి సభలో స్థానిక ఎన్నికలపై స్పష్టత ఇచ్చిన ముఖ్యమంత్రి

ఎన్నికలకు సమాయత్తమవుతున్న రాజకీయ పక్షాలు

యువతకు ఎన్నికల్లో ప్రాధాన్యత ఇచ్చేలా బిఆర్ఎస్ నిర్ణయం

సంక్షేమ పథకాల ప్రచారంపై అధికార పార్టీ ఫోకస్

ఒంటరి పోరుకు బిజెపి నిర్ణయం

వివరాలు : 2లో....

ప్రభాతవార్త,
నడిగూడెం,(సూర్యాపేట)
రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి ఆరంభమవుతుంది. సెప్టెంబర్ 30లోగా స్థానిక ఎన్నికలు పూర్తి గావించాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వము కార్యాచరణ రూపొందిస్తుంది. ఈ క్రమంలోనే సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో ఈనెల 14న కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ త్వరలో విడుదల కానున్నందున పార్టీ శ్రేణులంతా ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దీంతో ఒక్కసారిగా గ్రామాల్లో తిరిగి పొలిటికల్ హీట్ పెరుగుతుంది. వివిధ రాజకీయ పక్షాల శ్రేణులు ఎన్నికలకు సమాయత్తమవుతున్నారు.

# పంచాయతీకి సన్నద్ధం..!

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి ఆరంభమవుతుంది. సెప్టెంబర్ 30లోగా స్థానిక ఎన్నికలు పూర్తి గావించాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వము కార్యాచరణ రూపొందిస్తుంది. ఈ క్రమంలోనే సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో ఈనెల 14న కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ త్వరలో విడుదల కానున్నందున పార్టీ శ్రేణులంతా ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దీంతో ఒక్కసారిగా గ్రామాల్లో తిరిగి పొలిటికల్ హీట్ పెరుగుతుంది. వివిధ రాజకీయ పక్షాల శ్రేణులు ఎన్నికలకు సమాయత్తమవుతున్నారు. ఈ నేపథ్యంలో గ్రామపంచాయతీల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ సిబ్బంది డేటాను సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. ఫిబ్రవరిలో తెలంగాణ పోల్ సాఫ్ట్ వేర్ లో ఇప్పటికే రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, ప్రిసైడింగ్ అధికారుల ఇతర సిబ్బంది వివరాలు నమోదు అయ్యాయి. కానీ కొత్తగా నియామకాలు, బదిలీలు, పదోన్నతులు, పదవి విరమణలు జరగగా ఉద్యోగులు చేస్తున్న స్థలాలను మారారు. ఈ క్రమంలోనే ఎన్నికల సంఘం గతంలో నిర్ణయించిన సిబ్బంది జాబితాలను పరిశీలించాలని సూచించింది. ఇందుకు గాను నిర్ణీత నమూనాను రూపొందించింది. జిల్లా, రెవెన్యూ, డివిజన్, మండలం, గ్రామ పంచాయతీల సంఖ్య, వార్డుల సంఖ్య వారీగా అధికారులు, సిబ్బంది వివరాలను ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఈనెల 14న జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయడంతో కసరత్తు ప్రారంభించారు. దీనిని బట్టి చూస్తే ఇక స్థానిక సంస్థల ఎన్నికలు జరగడం ఖాయమని భావిస్తున్నారు. ముఖ్యమంత్రి ప్రకటన కూడా రాజకీయ పక్షాల్లో స్థానిక ఎన్నికల ఊపు తెచ్చింది. స్థానిక ఎన్నికల్లో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బి ఆర్ఎస్ పార్టీల మధ్య ప్రధాన పోటీ ఉంటుంది. ఇక మేనిఫెస్టో లతో రాజకీయ పక్షాలు స్థానిక సమరంలోకి దూకేందుకు సిద్ధమవుతున్నాయి. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు 23 జడ్పీటీసీలు 235 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 868 గ్రామ పంచాయతీలు 31 జడ్పీటీసీలు 350 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామపంచాయతీలో 17 జెడ్పీటీసీలు 177 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలు ఉన్నాయి. ఇక వరుస ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాజకీయ పక్షాలు రెడీ అవుతున్నాయి. కొత్తగా ఏర్పడిన గ్రామపంచాయతీలకు సైతం ఎన్నికలు జరగనున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను విస్తృతంగా గ్రామాల్లో ప్రచారం చేసి మెజార్టీ సర్పంచులు, జడ్పీటీసీలు, ఎంపీటీసీ స్థానాలను గెలుచుకునేందుకు పక్కా కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లనున్నాయి. ఇప్పటికే మండల, జిల్లా, రాష్ట్రస్థాయి పార్టీ కమిటీల ఎన్నికలు పూర్తి చేశారు. సంస్థగతంగా పార్టీని బలోపేతం చేశారు. స్థానిక సమరానికి సిద్ధం చేసేలా పార్టీ కమిటీలు నియమించారు. పలువురికి కార్పొరేషన్ పదవులు, ఎమ్మెల్సీ, మంత్రి పదవులు కూడా ఇచ్చారు. టి పి సి సి కార్యవర్గంలో కూడా ఎంతో మందికి చోటు కల్పించారు. రెట్టింపు ఉత్సాహంతో పనిచేసేలా కార్యకర్తలను కాంగ్రెస్ సమాయత్తం చేస్తుంది. సన్న బియ్యం పథకం, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, రైతు భరోసా, 6 గ్యారంటీలైన గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకము, ఇందిరమ్మ గృహాలు తదితర పథకాలను విస్తృతంగా గ్రామాలలో ప్రచారం చేసి ఓట్లు దండుకునేందుకు కాంగ్రెస్ కదులుతుంది. ఇంటింటికి పథకాలు అందేలా చర్యలు తీసుకుంటుంది. స్వయం సహాయక సంఘాలకు కూడా రుణాలను అందించడంతోపాటు ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తుండడంతో మహిళలంతా తమ పార్టీ వైపే ఉన్నారని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేస్తున్నారు. ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేసి సత్తా చాటేందుకు మెజార్టీ స్థానాలను గెలుచుకునేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తుంది. కొత్త రేషన్ కార్డుల పంపిణీ, సన్న బియ్యం పథకము పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. దీంతో ఈ పథకాలు తమకెంతో లబ్ధి చేకూరుస్తాయని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. ప్రజల నుంచి వ్యతిరేకత లేకుండా అందుకు అనుగుణంగా పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా 42!! బీసీలకు రిజర్వేషన్లను కల్పిస్తూ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించింది. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి బిల్లు అమలు చేసేలా కాంగ్రెస్ చర్యలు చేపట్టింది. ఎట్టి పరిస్థితుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42!! రిజర్వేషన్లు బీసీలకు అమలు చేసి తీరుతామని రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించటంతో బీసీ వర్గాలన్నీ కాంగ్రెస్ పక్షానే నిలుస్తున్నాయి. ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న తమకు రాజకీయ పదవులు దక్కే అవకాశం కలిగిందని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. స్థానిక సమరంలోకి దూకి సత్తా చాటేందుకు బీసీలు సిద్ధమవుతున్నారు. కాంగ్రెస్ కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు అమలు చేసేలా చర్యలు తీసుకోవడంతో తమకు కలిసొస్తుందని కాంగ్రెస్ భావిస్తుంది. కాగా బిజెపి మాత్రం స్థానిక ఎన్నికల్లో ఒంటరి పోరుకు సిద్ధమవుతుంది. స్థానిక ఎన్నికల్లో వార్డు సభ్యుడి నుంచి జడ్పీటీసీ వరకు ఒంటరిగానే పోటీ చేసి ప్రజల మద్దతు గెలుస్తామని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు నారపు రాజు రామచంద్రరావు స్పష్టం చేశారు. ఈనెల 14న సూర్యాపేట జిల్లా కేంద్రంలో బిజెపి కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరము జరిగిన సభలో ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేశారు. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు పూర్తిస్థాయిగా కేటాయిస్తే తమ మద్దతు ఉంటుందని రామచంద్రరావు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను కూడా గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసేందుకు బిజెపి సమాయత్తమవుతుంది. ఇప్పటికే మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర కమిటీల ఎన్నిక పూర్తి చేశారు. సంస్థగతంగా పార్టీని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకున్నారు. ఇక స్థానిక ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి సత్తా చాటేలా బిజెపి ముందుకు సాగుతుంది. ఇందుకుగాను కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలను చైతన్యపరిచి ఓట్లు వేయించుకునేలా కృషి చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను కూడా ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేసేందుకు నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వము రాష్ట్రానికి మంజూరు చేస్తున్న నిధులను కూడా ప్రజలకు వివరించనున్నారు. గ్రామాల్లో కూడా పార్టీ క్యాడర్ బలపడుతుంది. దీంతో ఒంటరిగానే పోటీ చేసి సత్తా చాటేలా బిజెపి కృషి చేస్తుంది. ఇక భారత రాష్ట్ర సమితి స్థానిక సమరానికి సిద్ధమవుతుంది. యువత విద్యార్థులకు చేరువ కావడమే లక్ష్యంగా కార్యక్రమాలను నిర్వహించేందుకు నిర్ణయించింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు అధిక ప్రాధాన్యత ఇచ్చేందుకు భారత రాష్ట్ర సమితి అగ్రనేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నిర్ణయించారు. పార్టీ కీలక నేతలతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్న కేసీఆర్ పలు నిర్ణయాలను తీసుకుంటున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపి అనుసరిస్తున్న వ్యూహాలు ఎత్తుగడలను తిప్పికొట్టేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరించనున్నారు. పార్టీ ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు కొత్త పంథాలు భవిష్యత్తు కార్యాచరణను రూపొందించేందుకు కేసీఆర్ నిర్ణయించారు. ఈనెల 21 తర్వాత తెలంగాణ భవన్లో విద్యార్థి విభాగం సమావేశాన్ని నిర్వహించి పార్టీ వారికి మరింత చేరువ అయ్యేలా స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు తగిన ప్రాధాన్యత కల్పించేలా విద్యార్థి విభాగం సమావేశంలో చర్చించనున్నారు. పార్టీకి కొత్త రక్తాన్ని ఎక్కించేందుకు స్థానిక సంస్థల ఎన్నికలను ఉపయోగించుకోవాల్సిన అవసరాన్ని కెసిఆర్ పార్టీ శ్రేణులకు స్పష్టం చేస్తున్నారు. బుజ్జమ్మ పంథాలు పార్టీ కార్యాచరణను కేసీఆర్ త్వరలో ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే మండల, జిల్లా, రాష్ట్ర పార్టీ కమిటీలను నియమించారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఆందోళనలు చేపడుతున్నారు. పార్టీ పిలుపునిచ్చే కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పక్కా ప్రణాళికతో ముందుకు సాగి కాంగ్రెస్, బిజెపిలను ఓడించేందుకు పార్టీ శ్రేణులు ఇప్పటినుంచే సిద్ధం కావాలని కెసిఆర్ పిలుపునిచ్చారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను కూడా గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలకు తెలియపరచనున్నారు. ఇక వామపక్షాలైన సిపిఎం, సిపిఐలు స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన పంథాను స్పష్టం చేయలేదు. చర్చలు ఫలిస్తే కాంగ్రెస్తో వామపక్షాలు పనిచేసే అవకాశం ఉంది. లేని పక్షంలో వామపక్షాలు కూడా పార్టీ బలంగా ఉన్నచోట ఒంటరి పోరు చేయక తప్పదు. గ్రామాల్లో ఇక పొలిటికల్ హీట్ పెరుగుతుంది. రాజకీయ పక్షాలు స్థానిక సమరానికి రెడీ అవుతున్నాయి.



## నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్ గా నిలపాలనేది

# నా ప్రధాన ధ్యేయం

### నల్గొండలో ఫార్మసీ కాలేజీ,లా కాలేజీ ఏర్పాటు చేయాలనేది నా చిరకాల కోరిక

### ముఖ్యమంత్రి సహకారంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవడానికి ప్రయత్నిస్తున్నాం

### మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి


నల్గొండ .ప్రభాతవార్త .జూలై 15

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి మహాత్మా గాంధీ యూనివర్సిటీ కాలేజీ .స్కూల్. ఎడ్యుకేషన్ .పై ఆ శాఖ ఉన్నతాధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారునల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్ గా నిలపాలనేదే తన ప్రధాన ధ్యేయమని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మరోమారు స్పష్టం చేశారు.మూడు దశాబ్దాలుగా ఉమ్మడి నల్గొండ ప్రజలు తనను ఆశీర్వదిస్తూ వస్తున్నారని,వారి ఉన్నతి కోసం ఎంత చేసిన తక్కువే అని మంత్రి భావోద్వేగంగా పేర్కొన్నారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయమని దాని ఖ్యాతిని పెంచేలా వీసీ,రిజిస్ట్రార్,పాలక సభ్యులు పనిచేయాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు. యూనివర్శిటీకి ప్రత్యేకంగా 60.22 కోట్ల గ్రాంట్ మంజూరు చేశామని,ఇన్ఫ్రా డెవలప్మెంట్ చేస్తున్నందున కొత్త కోర్సుల పై ఆరా తీశారు. విశ్వవిద్యాలయంలో కొత్తగా ఫార్మసీ,ఎల్ ఎల్ బి,ఎల్ ఎల్ ఎం లాంటి కోర్సులు ప్రారంభించేందుకు చొరవ చూపాలని వీసీ అల్తాఫ్ హుస్సేన్ మంత్రిని కోరారు.వెంటనే స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి సహకారంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవడానికి అన్ని విధాల ప్రయత్నిస్తున్నామని అందుకే ఇంత బిజీ షెడ్యూల్లో కూడా విద్యా శాఖ ఉన్నతాధికారులు ఈ సమీక్షకు వచ్చారన్నారు. నల్గొండలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మసి,లా కాలేజీ ఏర్పాటు చేయాలనేది నా చిరకాల కోరికని అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టామని త్వరలో నూతన కోర్సులు అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి హామీ ఇచ్చారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కాలేజ్,స్కూల్ ఎడ్యుకేషన్ కు సంబంధించి పలు అంశాలపై చర్చించారు.డిగ్రీ,జూనియర్ కాలేజీల్లో మౌళిక సదుపాయాలు..హై స్కూల్స్ బలోపేతంపై చర్చించి,అందుకు విద్యాశాఖ అధికారులు అందించాల్సిన సహకారం పై పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తో మాట్లాడి ప్రభుత్వ కాలేజీలు,స్కూల్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిపై చర్చిస్తానని చెప్పారు.ఈ సమీక్షలో విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా,సాంకేతిక, ఉన్నత విద్యా మండలి కమిషనర్ దేవసేన,మహాత్మగాంధీ యూనివర్సిటీ వీసీ అల్తాఫ్ హుస్సేన్,రిజిస్ట్రార్ రవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం నుండి వరద తగ్గుముఖం

## నాగార్జున సాగర్ కు తగ్గిన వరద

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త జులై 15 :** ఈ నెల 8న శ్రీశైలం ప్రాజెక్టు గేట్లను తెరిచి దిగువకు నీరు విడుదల చేసిన సీఎం చంద్రబాబు సుంకేసుల, జూరాల నుంచి శ్రీశైలంకు తగ్గిన వరద ప్రవాహం శ్రీశైలం వద్ద ప్రస్తుత నీటిమట్టం 882.50 తగ్గిన వరద ప్రవాహం .. శ్రీశైలం గేట్లు మూసివేత కుడి, ఎడమ గట్టు జలవిద్యుత్ కేంద్రాలల విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 68,753 క్యూసెక్కులు నాగార్జునసాగర్ కు విడుద సాగర్ 557 అడుగులు దాటిన నీటిమట్టం నాగార్జునసాగర్ నిండేది ఎప్పుడు?మూడు రోజుల పాటు కనువిందు చేసిన శ్రీశైలం ప్రాజెక్ట్ కు వరద తగ్గుముఖం పడుతోంది. దీంతో ప్రాజెక్టు అన్ని గేట్లు మూసివేశారు ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు శ్రీశైలం జలాశయానికి గత పది రోజులుగా కొనసాగిన వరద ప్రవాహం ప్రస్తుతం తగ్గుముఖం పట్టింది. వరద ప్రవాహం తగ్గడంతో ప్రాజెక్టు అన్ని గేట్లను అధికారులు మూసివేశారు. ప్రస్తుతం జూరాల, సుంకేసుల నుండి శ్రీశైలం జలాశయానికి 65,985 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది.శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం ఒక్కసారిగా తగ్గిపోయింది. జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి వరద తగ్గుముఖం పట్టటంతో శ్రీశైలంకు ఇన్ఫ్లో తగ్గుతున్నట్లు అధికారులు తెలిపారు. శ్రీశైలం కుడి, ఎడమగట్టు జలవిద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 68,753 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 882.50 అడుగులుగా నమోదైంది.గత వారం సుంకేసుల, జూరాల నుంచి నిత్యం లక్షకు పైగా క్యూసెక్కుల వరద రావడంతో శ్రీశైలం జలాశయం నిండుకుండలా మారింది. ఈ నేపథ్యంలో, ఈ నెల 8న ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో డ్యామ్ అధికారులు గేట్లను తెరిచిన విషయం విదితమే. అయితే, గత నాలుగు రోజులుగా వరద తగ్గుముఖం పట్టడంతో అధికారులు గేట్లు మూసివేశారు.!!నాగార్జునసాగర్ నిండేది ఎప్పుడు?అటు నాగార్జునసాగర్ జలాశయంలోకి ఎగువ నుంచి వస్తున్నవరద నిలకడగా కొనసాగుతోంది. ప్రస్తుతం సాగర్ లోకి 63900 క్యూసెక్కుల ఇన్ ఫ్లో కొనసాగుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం 557 అడుగులకు చేరుకుంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటినిల్వ సామర్థం 312 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 223 టీఎంసీలకు చేరుకుంది. సాగర్ నుంచి హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాల కోసం ఎస్ఎల్బీసీ ద్వారా 1,650 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. ఎగువ నుంచి వస్తున్న వరద తగ్గడంతో ఇప్పట్లో సాగర్ నిండే అవకాశం కనిపించడం లేదు



# కట్టుకున్న వాడినే కడతేర్చిన కసాయి భార్య

-వివాహేతర సంబంధంతో భర్తను హత్య చేయించిన వివాహిత
-సహకరించిన ప్రియుడు, తమ్ముడు
-సినీ ఫక్కిలో హత్య, రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే యత్నం
-కేసును చేధించిన పోలీసులు
-ఘటనకు సంబంధిత వివరాలు వెల్లడించిన భువనగిరి జోన్ డీసీపీ ఆకాంక్ష్ యాదవ్
-కేసును చేదించిన పోలీసులను అభినందించిన డిసిపి





**భువనగిరి, జూలై 15 ప్రభాతవార్త:** భర్త అని కూడా చూడకుండా అక్రమ సంబంధాలతో నిండు ప్రాణాన్ని ప్రియుడు, సోదరుడి సాయంతో హత్య చేయించిన భార్య ఉధాంతాన్ని పోలీసులు ఛేదించారు. మానవత్వం మరిచి ఏకంగా తమ స్వంత మనుషులనే చంపుకునేంత స్థాయికి దిగజారుతున్నాయి నేటి మానవీయ విలువలు. అక్రమ సంబంధం మోజులో సినీ ఫక్కీలో ఏకంగా భర్తనే భార్య హత్య చేయించిన ఘటన యాదాద్రి భువనగిరి జిల్లాలో సంచలనం సృష్టించింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను భువనగిరి జోన్ డీసీపీ డీసీపీఆకాంక్ష్ యాదవ్ మంగళవారం యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో పూర్తి వివరాలు వెల్లడించారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం ... ఆదివారం అర్ధరాత్రి మోటకొండూరు మండలం కాటేపల్లి గ్రామ శివారులో జరిగిన కారు బైక్ ప్రమాద ఘటనలో మృతి చెందిన ఆత్మకూరు మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన వస్తుపుల స్వామి కేసులో పోలీసులకు అనుమానం రావడంతో విచారణ ప్రారంభించారు. తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గుంటి సాయి కుమార్ 2017 నుండి 2018 వరకు భువనగిరిలోని హౌసింగ్ బోర్డులో ఒక మార్బల్ షాప్ నందు పనిచేశారు. ఈ క్రమంలో పల్లెర్ల గ్రామానికి చెందిన వస్తుపుల స్వాతి పక్కనే ఉన్న ఎస్ఎన్ మోటర్స్ లో పనిచేసింది. అదే సమయంలో ఆమెకు సాయి కుమార్ తో పరిచయం ఏర్పడింది. ఆ తర్వాత కొంతకాలానికి ఎస్ఎన్ మోటార్స్ మూతపడటంతో స్వాతి అక్కడి నుండి తన గ్రామానికి వెళ్లిపోయింది. అప్పటి నుండి తన భర్త స్వామి మేనేజర్ గా పనిచేస్తున్న మోత్కూరు సోనాలిక ట్రాక్టర్ షోరూంలో పని చేస్తుంది. అంత సజావుగా సాగుతుండగా, గత సంవత్సరం అనగా ఫిబ్రవరి 2024 నెలలో సాయి కుమార్ మోత్కూర్ వెళ్ళగా అనుకోకుండా స్వాతి కనపడింది. దీంతో వారు ఫోన్ నెంబర్ లు ఇచ్చిపుచ్చుకున్నారు. అప్పటి నుండి వారిద్దరు తరచుగా వాట్సప్ లో మాట్లాడుకుంటూ ఉండేవారు. ఈ క్రమంలో వారిద్దరి మధ్య వివాహేతర సంబంధం ఏర్పడింది. ఇదిలా ఉండగా మృతుడు స్వామి తన దగ్గర బంధువు వరుసకు చెల్లి అయ్యే మహేష్ మొదటి భార్య అయిన సవితతో అక్రమ సంబంధం ఏర్పరుచుకున్నాడు. ఈ విషయం మహేష్ కు తెలియడంతో తను తన బావ అయిన మృతుడు స్వామి మీద పగ పెంచుకున్నాడు. తన భర్త అక్రమ సంబంధం గురించి తెలిసిన స్వాతి తన భర్తను హెచ్చరించింది. అప్పటి నుండి స్వామి, స్వాతిని శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురిచేయడం ప్రారంభించాడు. గత మూడు నెలల నుండి తన భర్త వేధింపులు ఎక్కువ అవ్వడం తో తాను ఇంకా భరించలేకపోయింది. దాంతో సాయికుమార్, తన తమ్ముడు మహేష్ లతో కలిసి తన భర్తను అంతమొందించాలని నిర్ణయించుకుంది.

**-అదును కోసం చూస్తుండగా....**

భర్తను ఎలాగైనా అంతం అందించడానికి అదును కోసం చూస్తున్న క్రమంలో ఆదివారం మృతుడు తన పని మీద భువనగిరి వెళ్ళాడు. దీంతో భార్య, సాయి, మహేష్ లు ఇదే సరైన సమయంగా భావించారు. తమ పథకంలో భాగంగా సాయి కుమార్ భువనగిరిలోని తాతానగర్ కు చెందిన తన స్నేహితుడు చీమల రామలింగస్వామి సహాయంతో భువనగిరిలో తెలిసిన వ్యక్తి నుండి మారుతీ స్విఫ్ట్ కారును సెల్ఫ్ డ్రైవ్ కోసం తీసుకున్నారు. అప్పటి నుండి సాయి కుమార్, రామలింగస్వామిలు మృతున్ని అనుసరిస్తూ ఉన్నారు. అదే రోజు సాయంత్రం మృతుడు తన స్నేహితుడు అయిన మద్దికుంట వీరబాబుతో కలిసి పల్సర్ బైక్ పై రాయిగిరి నుండి మోత్కూర్ రోడ్ మీదుగా తన గ్రామానికి వెళ్తున్నాడు. సాయి, రామలింగస్వామిలు కలిసి కారులో వెంబడించి, కాటేపల్లి గ్రామ శివారులోనికి వచ్చేసరికి సాయి కుమార్ కారుతో మృతుని బైక్ ను వెనుక నుండి ఉద్దేశ్యపూర్వకంగా, బలంగా ఢీ కొట్టడంతో బైక్ రోడ్ పక్కన గల చెట్టుకు గుద్దుకుని మృతునికి తలకు, ఇతర చోట్ల బలమైన రక్త గాయాలు తగిలి అక్కడిక్కడే చనిపోయినాడు. మృతుని స్నేహితుడు వీరబాబుకు కూడా బలమైన దెబ్బలు తగిలాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రాథమిక విచారణలో గుంటి సాయి కుమార్, చీమల రామలింగ స్వామిల యొక్క కులంపై స్పష్టత లేనందున మొదట కేసులో చేర్చలేదని, తదుపరి విచారణలో ఇద్దరు యాదవ కులానికి చెందిన వారవడంతో ఎస్సీ, ఎస్టీ కేసు కూడ చేర్చినట్లు చెప్పారు.

**-నిందితుల అరెస్ట్ :**

ఈ కేసులో నిందితులు అయిన గుంటి సాయి కుమార్, మృతుని భార్య వస్తువుల స్వాతి, ఆమె తమ్ముడు పొట్టెపాక మహేష్ లపై కేసులు నమోదు చేసి వారిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 3 మొబైల్ ఫోన్లు, ఒక హోండా షైన్ బైక్ ను స్వాదీనం చేసుకున్నట్లు వెల్లడించారు. మరో నిందితుడు చీమల రామలింగ స్వామి పరారీలో ఉన్నట్లు చెప్పారు. నిందితులను కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో యాదాద్రి ఏసీపీ శ్రీనివాస్ నాయుడు, యాదగిరిగుట్ట రూరల్ సీఐ మాదాసు శంకర్ గౌడ్, మోటకొండురు ఎస్ఐ నాగుల ఉపేందర్ యాదవ్, ఎఎస్ఐ లింగయ్య, సిబ్బంది యాదగిరి, మధు, సంతోష్ రెడ్డి, జాన్ రెడ్డి, వినోద్ కుమార్, వెంకటేష్, విష్ణులతలు పాల్గొన్నారు. కేసును చేదించిన పోలీసులను డీసీపీ ప్రత్యేకంగా అభినందించారు. రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ,డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ సారధ్యంలో కేసు మిస్టరీ వీడింది.

## నేరాలు-దారుణాలు

### కోణం ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. యువ నైపుణ్య దినోత్సవం

కట్టంగూర్, జూలై 15, ప్రభాతవార్త,



కోణం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవాన్ని మండలం లోని గంగదేవిగూడెంలోని కట్టంగూర్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్ నందు ఘనంగా నిర్వహించారు. గ్రామీణ యువత తమ నైపుణ్యాన్ని మెరుగు పరచుకుని ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొనేందుకు అవసరమైన మెళకువలు నేర్పించారు. కోణం నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా నిమ్మకాయల గ్రేడింగ్, ఊరగాయల తయారీ, కస్టమ్ హైరింగ్ సెంటర్, ఇన్‌పుట్ బిజినెస్, కోల్డ్ స్టోరేజీలు, సోలార్ డ్రైయర్‌లు వంటి మోలిక సదుపాయాలు, సేవల గురించి యువతకు వివరించారు. యువ రైతులు వ్యవసాయంలో మెళకువలు పాటిస్తే దిగుబడులు అధికమవుతాయని వివరించారు. ఈకార్యక్రమంలో కోణం ఫౌండేషన్ ప్రతినిధులు అంజయ్య, పరశురామ్, రమేష్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

### తహశీల్దార్ శ్రీనివాస్ గౌడ్ పలువురు అభినందనలు

డిండి, జూలై 15, ప్రభాతవార్త,

డిండి మండల తహసీల్దార్ గా హన్మంతు శ్రీనివాస్ గౌడ్ మంగళవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. దీంతో పలువురి రెవిన్యూ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. కాగా శ్రీనివాస్ గౌడ్ జిల్లా పౌరసరఫరాల శాఖలో దేవరకొండ డివిజన్లో వివిధ హోదాలలో పనిచేసి ఈ ప్రాంతానికి సుపరిచితుడు కావడంతో పలువురు ఆయనను ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో డిండి వచ్చే సొసైటీ చైర్మన్ మేకల కాశన్న, తదితరులు ఉన్నారు.




# నడిగూడెం కేజీబీవీ లో విద్యార్థిని ఆత్మహత్య

**కుటుంబ సమస్యలే కారణం అంటున్న అధికారులు**

**విద్యాలయం ముందు పోలీసు బందోబస్తు**

**నడిగూడెం, జూలై 15, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నడిగూడెం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని తరగతి గదిలో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ సంఘటన పూర్వాపరాలను మంగళవారము విలేకరులకు తెలిపారు. మునగాల మండలం కలకోవ గ్రామానికి చెందిన నిమ్మ తనుషా మహాలక్ష్మి(15) ఏడవ తరగతిలో కేజీబీవీ లో చేరింది. సోమవారం రాత్రి స్టడీ అవర్స్ పూర్తయ్యాక నిద్రపోయారు. 12:30 గంటల సమయంలో మహాలక్ష్మి నిద్రలేచి తన స్నేహితురాలితో కుటుంబ సమస్యల గురించి ప్రస్తావించింది. ఆ తర్వాత అంతా నిద్రపోగానే మహాలక్ష్మి మొదటి అంతస్తు నుండి గ్రౌండ్ ఫ్లోర్లో ఉన్న పదవ తరగతి గదిలో ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మంగళవారం వేకువజామున 5 గంటల సమయంలో విద్యార్థులంతా స్టడీ అవర్స్ కు రావడంతో మహాలక్ష్మి తరగతి గదిలో ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన విషయాన్ని గుర్తించారు. వ్యక్తిగత, కుటుంబ పరమైన సమస్యలే బాలికను తీవ్ర ఆవేదనకు గురిచేశాయని, మనస్థాపానికి గురైన మహాలక్ష్మి ఆత్మహత్యకు పాల్పడినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తెలిపారు. సమాచారం తెలుసుకున్న మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, నడిగూడెం ఎస్ఐ అజయ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేశారు. పోస్టుమార్టం నిమిత్తం బాలిక మృతదేహాన్ని సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. జరిగిన సంఘటనకు సంబంధించి పూర్తి స్థాయిలో విచారణ చేపట్టారు. బాలిక తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన వారు పాఠశాలకు వచ్చి పరిస్థితిని గమనించి బోరున విలపించారు. విద్యాలయం ముందు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళనలు చేపడితే సమస్యలు ఉత్పన్నమవుతాయని ముందుగా గమనించిన పోలీసు శాఖ అధికారులు బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కూడా పాఠశాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. జరిగిన విషయాన్ని సంబంధిత ఉన్నత అధికారులకు తెలియపరిచారు. మహాలక్ష్మి ఆత్మహత్యకు పాల్పడడంతో స్నేహితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. విషాద ఛాయలు అలముకున్నాయి. నడిగూడెం ఎస్ఐ అజయ్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. బాలిక ఆత్మహత్యపై తల్లిదండ్రులు పలు అను మానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎంతో ఉత్సాహంగా ఉండే తమ కూతురు ఈ దురాగతానికి పాల్పడిందంటే తాము నమ్మలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తిస్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు.





### విద్యార్థులకు టై బెల్టుల పంపిణీ

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 15**

మండలంలోనిఅక్కినేపల్లి గ్రామానికి చెందిన బెక్కంటి గణేష్ తన పుట్టినరోజు సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు టై మరియు బెల్టులను పంపిణీ చేసి వారందరి ఆనందోత్సాహాల మధ్య తన పుట్టినరోజు వేడుకలను జరుపు కున్నారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సమాయ సహకారాలను అంది స్తున్న దాతలకు పాఠశాల తరుపున ప్రధానోపాధ్యాయులు ఇద్దయ్య ధన్య వాదములు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ వెంకటేశం హాజరై విద్యార్థులకు టై బెల్టులను అందించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అక్కెనపల్లి సత్తయ్య, మిడిదొడ్డి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలి



అనంతగిరి, జూలై 15, ప్రభాతవార్త:

కెవికె రైతు మిత్ర జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకర పుల్లారావునాగార్జునసాగర్ ఎడమ కాల్వకు నీటిని వెంటనే విడుదల చేయాలని కెవికె రైతు మిత్ర జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకర పుల్లారావు ఓ ప్రకటన ద్వారా కోరారు. వానాకాలం సీజన్ ప్రారంభమై చాలా చోట్ల రైతులు వరి నాట్లు వేస్తున్న పరిస్థితుల్లో సాగర్ నీళ్ల అవసరం ఉంటుందని చెప్పారు. ఇప్పటివరకు నీరు విడుదల చెయ్యకపోవడం దారుణమని మండిపడ్డారు.సాగర్ కాలవ నుండి నీటిని విడుదల చేస్తే రైతులకు ప్రయోజనం చేకూరనుందినీ,ప్రతిసారి ముందస్తుగా నీటిని విడుదల చేస్తున్నా ఈ సీజన్ లో జాప్యం జరగడంతో రైతులు ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రస్తుతం కొందరు రైతులు బోరు బావలను నమ్ముకొని పంటలను సాగు చేస్తున్నారని చెప్పారు.సాగర్ కాలువ నుండి నీటిని విడుదల చేస్తే ఎడమ కాలువ ఆయకట్టు రైతులకు రైతులకు మేలు జరుగుతది అదేవిధముగా చాకిరాల మేజర్ నిండి నడిగూడెం అనంతగిరి మండలాల రైతులకు ప్రయోజన కరంగా ఉంటుందని తెలియజేశారు.చాకిరాల మేజర్ రిజర్వాయర్ నిండి దిగువన ఉన్న కాలువలకు నీరు విడుదల చేస్తే రెండు మండలాల్లో చాలా చెరువులు నిండుతాయని చెప్పారు.త్వరగా నీళ్ల విడుదల చేస్తే రైతులకు ఉపయోగంగా ఉంటుందని పేర్కొంటున్నారు. నాగార్జునసాగర్ నుంచి ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్ కు నీటిని వదిలి కొత్తగూడెం మేజర్ కాలు వకు మాత్రం నీటిని విడుదల చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యమే అన్నారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి నీటిని విడుదల చేసి రైతులు పంటలు సాగు చేసే విధంగా చూడాలని ఆయన కోరారు.

## గ్యాస్ వినియోగంపై విద్యార్థులకు అవగాహన




మునగాల జులై 15 ప్రభాతవార్త

హెచ్.పీ గ్యాస్ ఫౌండేషన్ డే సందర్భంగా మండల కేంద్రంలో హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మోడల్ స్కూల్ విద్యార్థులకు గ్యాస్ వినియోగం (వాడకం)పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వల్లోజు. కోటేశ్వరి మాట్లాడుతూ ప్రమాదా నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలనువిద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. ప్రతి విద్యార్థి వినియోగంపై తల్లిదండ్రులకు చైతన్య తీసుకు రావా లన్నారు. ప్రమాదాలు జరిగినప్పటికీ వాటిని ఎదుర్కొనేటటువంటి నైపు ణ్యాన్ని తెలిపారు. అనంతరం విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలను నిర్వ హిం చారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చే శారు. ఈ కార్యక్రమంలో డిస్టిబూటర్ సతీష్ రెడ్డి, ఆదర్శ పాఠశాల ప్రిన్సి పల్ బూర. సైదయ్య గౌడ్, హెచ్.పీ గ్యాస్ సిబ్బంది కప్పల .భాస్కర్ పాల్గొన్నారు

## సంక్షేమ పథకాల అమలు చేయలేక అడ్డగోలు మాటలు..

! హుజూర్ నగర్ రూరల్, జూలై 15, ప్రభాతవార్త:

ఎన్నికలప్పుడు కాంగ్రేస్ పార్టీ చెప్పిన సంక్షేమ పథకాలు అమలు చేయలేక బిఆర్ఎస్ నాయకులపై సీయం రేవంత్ రెడ్డి అడ్డగోలు మాటలతో నోరు పారేసుకుని తన స్థాయిని దిగజారుస్తున్నారని హుజూర్ నగర్ మాజీ జెడ్పిటిసి , బిఆర్ యస్ నియోజకవర్గ నాయకులు కొప్పుల సైదిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అమరవరం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తుంగతుర్తి సభలో సిఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, సూర్యా పేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి లు ఉమ్మడి నల్గొండ జిల్లాలో చేసిన అభివృద్ధి చూసి జీర్ణించుకోలేక అడ్డగోలు పదజాలం తో ముఖ్యమంత్రి స్థాయిని దిగజార్చుతున్నాడని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సీమాంధ్ర నాయకుల తో కలిసి తెలంగాణా విద్యార్థి , ఉద్యమకారులను ఇబ్బందులకు గురి చేసిన కెసిఆర్ త్యాగంతో వచ్చిన తెలంగాణలో అనుకోకుండా వచ్చిన సిఎం పదవిలో రేవంత్ రెడ్డి కూర్చున్నాడని ఎద్దేవా చేశారు.2014 కంటే ముందు తెలంగాణ రాష్ట్రంలో 68 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి ఉంటే 2014 తర్వాత 272 లక్షల టన్నులకు చేరిందన్న విషయం ఆయనకు తెలియదా అని అన్నారు. అది కేసీఆర్ నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టు వల్లనే సాధ్యమైందని కాంగ్రెస్ లీడర్లు తెలుసుకోవాలన్నారు. సాగు, తాగునీటి కి ఎన్నో కష్టాలు పడిన తుంగతుర్తి , సూర్యాపేట , కోదాడ నియోజకవర్గం లోని కొన్ని మండలాలకు గోదావరి నీళ్ళు తీసుకువచ్చి ఇక్కడ భూములను సస్యశ్యామలం చేసిందేవరో చెప్పాలని ప్రశ్నించారు . సూర్యాపేటను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసి మెడికల్ కాలేజీ, కలెక్టర్ , ఎస్పీ ఆఫీసుల ను కట్టించి సూర్యాపేట ని ఊహించని విధంగా అభివృద్ధి చేసింది జగదీశ్ రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో సయ్యద్ అబ్దుల్ నబీ, మాజీ సర్పంచ్ లు గుజ్జుల సుజాత అంజిరెడ్డి ,పత్తిపాటి రమ్య నాగరాజు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు ,మండల కార్యదర్శి వుస్తెల చిన్న లింగారెడ్డి పాల్గొన్నారు.



## విద్యార్థిని మృతిపై సమగ్ర విచారణ జరపాలి

నడిగూడెం, జూలై 15, ప్రభాతవార్త:




నడిగూడెం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని నిమ్మ తనుశ మహాలక్ష్మి ్మ మృతి పై సమగ్ర విచారణ జరపాలని పి డి ఎస్ యు డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కామల్ల ఉదయ్, పులి రాఖి డిమాండ్ చేశారు. విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. ఎంతో చురుకుగా ఉంటూ బాగా చదివే విద్యార్థిని తనిషా మృతి పట్ల అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. చనిపోవటానికి ముందు రోజే తల్లిదండ్రులతో సంతోషంగా గడిపిన తనిషా ఆకస్మికంగా ఉరి వేసుకోవడంలో అనుమానాలు ఉన్నాయన్నారు. పోలీస్ విచారణ జరుగుతుండగా పోస్టుమార్టం రిపోర్ట్ రాకముందే విద్యార్థిని మృతి పట్ల డీఈవో కుటుంబ సమస్యల కారణంగా విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రకటించడం సరైంది కాదన్నారు. ఎలాంటి కుటుంబ కలహాలు లేకున్నా డీఈవో అలా ప్రకటించడం దేనికి నిదర్శనం అని ప్రశ్నించారు. విద్యార్థిని మృతి పట్ల సమగ్ర విచారణ జరపాలని కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బిజెపి గెలుపునకు కృషి చేయాలి: నారపరాజు

మునగాల జులై 15 ప్రభాతవార్త



బిజెపికి గెలుపుకు కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు. రామచంద్ర రావు అన్నారు.సూర్యాపేట జిల్లా పర్యటన లో భాగంగా మునగాల పార్టీ ఆఫీస్ లో పార్టీ జెండాను ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీ మండలంలో బలోపేతానికి కార్యకర్తలు సైనికుల పని చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా గెలుపు కృషి చేయాలన్నారు. తొలుత మునగాల మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మైలారి శెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆయన ను పూలమాలలతో ఘన స్వాగతం పలికి సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి చల్ల శ్రీలత రెడ్డి సంకినేని వెంకటేశ్వరరావు కేతిరెడ్డి. వెంకటేశ్వర్ రెడ్డి శ్రీనివాస్ రావు కృష్ణ ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి మండల నాయకులు వీరబాబు వినోదు గోవింద చారి ఎం సైదులు ఆరు సైదులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోదాడ




## సాగర్ నీటిని విడుదల చేయాలి

నడిగూడెం, జూలై 15, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం సాగర్ ఎడమ కాలువ ఆయకట్టుకు వెంటనే నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. మంగళవారం స్థానికంగా విలేఖరులతో మాట్లాడుతూ రైతాంగం ఇప్పటికే దుక్కులు దున్ని, నారుమళ్ళు సిద్ధం చేసుకొన్నారని తెలిపారు. కానీ బావులు, బోర్ల కింద సక్రమంగా నీరు అందక, పైగా గత వారం రోజుల నుండి ఎండలు చాలా తీవ్రంగా ఉండటంతో చాలాచోట్ల నారుమళ్ళు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేసారు. ప్రస్తుత పరిస్థితుల్లో నారుమళ్ళ రక్షణకు నీరు ఎంతో అవసరమని, కనుక సాగర్ ఎడమ కాలువకు తక్షణమే నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు.ప్రస్తుతం నాగార్జున సాగర్ ప్రాజెక్టులో నీటిమట్టం 550 అడుగులకు పైగా ఉన్నందున ఎడమ కాలువకు నీటి విడుదలకు ఎలాంటి ఆటంకం ఉండదని చెప్పారు. అధికార యంత్రాంగం అరకొరగా కాకుండా ఎక్కువ పరిమాణంలో నీటిని విడుదల చేస్తే చివరి భూములకు సైతం నీరు అంది రైతాంగం ఎలాంటి ఇబ్బంది లేకుండా ముమ్మురంగా ఆనందంతో వ్యవసాయ పనులలో నిమగ్నమవుతారని అన్నారు.

## సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలి

నడిగూడెం, జూలై 15, ప్రభాతవార్త:



స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న తనుషా మహాలక్ష్మి ్మ ఆత్మహత్యకు పాల్పడడంతో సోమవారం బిజెపి నాయకులు విద్యాలయాన్ని సందర్శించారు. పరిస్థితిని సమీక్షి ంచి జరిగిన సంఘటన పూర్వాపరాలను తెలుసుకున్నారు. ఇలాంటి సంఘటన లు పునరావృతం కాకుండా చూడాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. బాలిక కుటుంబ సభ్యులకు తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బండారు కవితా రెడ్డి, కనగాల నారాయణ, నూనె సులోచన, ఒరుగంటి పురుషోత్తం, బండారు వీరబాబు యాదవ్, బిక్షం రెడ్డి, రామకృష్ణ, గురువయ్య, గోపిరెడ్డి, సత్యనారాయణ, వెంకటేష్ బాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కలుపు యాజమాన్యంపై అవగాహన

నడిగూడెం, జూలై 15, ప్రభాతవార్త:



మండలం పరిధి లోని సిరిపురం క్లస్టర్ రైతు వేదికలో మంగళవారం వానాకాలం పంటలలో కలుపు యాజమాన్యంపై పాటించాల్సిన పద్ధతులను వ్యవసా శాస్త్రవేత్తలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు వివరించారు. అధిక దిగుబడి సాధనకు సూచనలు ఇచ్చారు. వీడియో కాన్ఫరెన్స్ లో చెప్పే విషయాలను రైతులు అవగతం చేసుకోవాలని ఏఈఓ కె. రేణుక సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పోటీల నిర్వహణ

నడిగూడెం, జూలై 15, ప్రభాతవార్త:



మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్లో మంగళవారం ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ఈ సందర్భంగా చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సాయిశ్వరి మాట్లాడుతూ ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం ప్రాధాన్యతను తెలియజేశారు. ప్రతి ఒక్కరూ నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. నైపుణ్యాలు అభివృద్ధికి దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైనర్ మధు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముస్లింలకు స్మశాన వాటిక స్థలాన్ని కేటాయించాలి

బీబీనగర్, జూలై 15 (ప్రభాతవార్త):
ముస్లింల స్మశాన వాటిక (ఖబ్రస్తాన్) స్థలం కేటాయించాలని మంగళవారం తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి కి బీబీనగర్ పట్టణ కేంద్రంలోని ఈద్గా ఖబ్రస్తాన్ కమిటీ ప్రెసిడెంట్ మహమ్మద్ కుతుబుద్దీన్, జామా మస్జిద్ ప్రెసిడెంట్ ఎండి మోహిన్, రిజ్వాన్ మస్జిద్ కమిటీల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లింల స్మశాన వాటిక సమస్యలను వెంటనే తీర్చాలని వినతి పత్రంలో కోరారు. ప్రస్తుతం ఉన్న రెండు ఖబ్రస్తాన్ లో ఒకటి పూర్తిగా నీటిలో మునిగిపోయిందని, రెండవది కూడా చెరువు నీరు చేరటం వల్ల ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని తెలిపారు. ముస్లింలు ఎవరైనా చనిపోతే పూడ్చడానికి స్థలం లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. దీనిపై తహసిల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి తొందరలోనే పై అధికారులకు నివేదిక పంపిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈద్గా



ఖబ్రస్తాన్ కమిటీ ప్రెసిడెంట్ మహమ్మద్ కుతుబుద్దీన్, జామా మస్జిద్ ప్రెసిడెంట్ ఎండి మొయిన్, రిజ్వాన్ కమిటీ ప్రెసిడెంట్ మిస్బా, ఫరీద్, ముస్లిం మైనార్టీ పెద్దలు సయ్యద్ బషీరుద్దీన్, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ అజహర్, రషీద్, బిలాల్, ఆసిఫ్ మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# భూ సేకరణ పూర్తి చేసి రైల్వే అభివృద్ధికి సహకరించాలి

భువనగిరి రూరల్ జూలై 15 ప్రభాతవార్త



:బిజెపి జిల్లా ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ పరిధిలోని మసుకుంట సమీపంలో నిర్మిస్తున్న ఎంఎంటీఎస్ రైల్వే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఊట్కూర్ అశోక్ గౌడ్ మాట్లాడుతూ ఘట్కేసర్ నుండి యాదాద్రి వరకు ఎంఎంటీఎస్ రైల్వే లైన్ పనులకు టెండర్ వేసి పనులు ప్రారంభం కావడంతో ప్రాజెక్టు కు కేటాయించిన నిధులు విడుదల చేయడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం భూ సేకరణ పూర్తి చేసి భూమి కోల్పోయిన వారికి నష్టపరిహారం ఇప్పించి రైల్వే కి కావలిసిన భూమిని స్వాధీనం చేసుకోకుండా ఆలస్యం చేస్తుంది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో పార్లమెంట్ అభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూ కేంద్ర ప్రభుత్వంపై నిందలు వేయడం సరి కాదన్నారు. ఇప్పటికైనా భువనగిరి పార్లమెంటు సభ్యులు అభివృద్ధి చేయడానికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, జిల్లా నాయకులు జైనపల్లి శ్యామ్ సుందర్ రెడ్డి, కాదురి అచ్చయ్య, సుర్వీ శ్రీనివాస్ గౌడ్, మహమూద్, పట్టణ నాయకులు: రత్నపురం శ్రీశైలం, కొల్లోజు శ్రవణ్ కుమార్, మంగు నర్సింహ రావు, కసుకుంట్ల రమేష్, ఎదుగాని సంతోష్, భువనగిరి సిద్ధు, రావుల సంతోష్, అంకరాల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

తుంగతుర్తి. జూలై 15. ప్రభాతవార్త
లయన్స్ క్లబ్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లయన్స్ క్లబ్ నూతన కమిటీ అధ్యక్షుడిగా పాలవరపు సంతోష్, ప్రధాన కార్యదర్శిగా పులుసు వెంకటనారాయణ, కోశాధికారిగా గుండగాని రాములు, ఉపాధ్యక్షులుగా తల్లాడ కేదారి, కార్యదర్శిగా ఎనగందుల గిరి, కోఆర్డినేటర్లుగా ఒరుగంటి శ్రీనివాస్ ,రవీందర్ రెడ్డి , తాళ్లపల్లి యాదగిరి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ గుడిపూడి వెంకటేశ్వరరావు , ప్రభాకర్ రెడ్డి, ప్రభాకర్ రావు, దొనపాటి గోపాల్, సతీష్ కుమార్, కె.వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి అధికారులకు జాతీయస్థాయి శిక్షణ.

తిరుమలగిరి జూలై 15 ప్రభాతవార్త.
బూత స్థాయి అధికారులకు జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమం తిరుమలగిరి హైస్కూల్లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండల తిరుమలగిరి మండలంలోని బూత లెవెల్ అధికారులకు ఓటర్ లిస్టులో ఉన్న డబుల్ మరియు చనిపోయిన వారి జాబితాను మొత్తం సవరణ చేయాలని మంగళవారం నాడు జిల్లా పరిషత్ హైస్కూల్లో శిక్షణ ఇచ్చారు తాసిల్దార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్షుణ్ణంగా ఓటర్ లిస్టులో పరిశీలించాలని ఎట్టి పరిస్థితిలోనూ డబల్ ఉండకుండా సరిచేయాలన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ తహసిల్దార్ ఎస్ కే జాన్ మహమ్మద్ మాస్టర్ ట్రైనర్స్ అశోక్ రెడ్డి,సత్యనారాయణ బి ఎల్ వో సూపర్వైజర్లు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం

నాగారం జూలై 15 ప్రభాతవార్త.



నాగారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం వర్ష కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చు నాయక్ మాట్లాడుతూ వర్ష కాలంలో ఇంటి పరిసరాలలో నిల్వ నీటిలో దోమల స్థావరాన్ని ఏర్పాటు చేసుకొని కుట్టడం వలన మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా లాంటి వ్యాధులు వ్యాప్తి చేస్తాయని అని అన్నారు. వర్ష కాలంలో నీరు కలుషితం కావడం వలన కలుషితమైన ఆహారం పదార్థాలు ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన టైఫాయిడ్ నీళ్ల విరేచనాలు బంక విరేచనాలు కలరా సంభవించే ప్రమాదం ఉన్నందున వ్యక్తి గత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. వర్ష కాలం లో వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని నీళ్ళు కాచి వడబోసి త్రాగాలని సూచించారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బొమ్మగాని హర్ష వర్ధన్ ఉపాధ్యాయురాలు జానకి సూపర్ వైజర్ రామచంద్రు పార్వతీ సంధ్య ఉపాధ్యాయులు ఆశ కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చెక్ బౌన్స్ కేసు లో నిందితుడికి మూడు నెలల జైలు శిక్ష

.తుంగతుర్తి . జూలై 15(ప్రభాతవార్త.
చెక్ బౌన్స్ కేసులో నిందితుడికి మూడు నెలల జైలు శిక్ష ,నష్టపరిహారం నాలుగు లక్షల రూపాయలు బాధితుడికి అందించాలని తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎం .డి గౌస్ పాషా మంగళవారం తీర్పునిచ్చారు. కేసు వివరాలలో కి వెళ్తే సూర్యాపేట జిల్లా తిరుమలగిరి చెందిన మండడి సోమేశ్వర్ రెడ్డి వద్ద 15012017 నాడు నల్గొండ జిల్లా నల్గొండ మండలం దండంపల్లి గ్రామానికి చెందిన మల్లెబోయిన వీరయ్యకు 3,00,000/ హ్యాండ్ లోన్ ఇచ్చాడు. అతను తిరిగి ఇవ్వకపోవడంతో 01 082017 నాడు తుంగతుర్తి కోర్టులో కేసు వేసినాడు . కోర్టులో వాది, ప్రతివాదుల వాదోపవాదాలు విన్న తర్వాత జడ్జి ముద్దాయి మల్లె బోయిన వీరయ్య కు నాలుగు లక్షలు రూపాయలు ,మూడు నెలల జై శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.




## కారోబార్ జేసీ జిల్లా అధ్యక్షులుగా ముత్యాల చంద్రకాంత్

భువనగిరి రూరల్ జూలై 15 ప్రభాతవార్త:
పట్టణ కేంద్రంలోని జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం గ్రామ పంచాయతి కారోబార్ ది బిల్ కలెక్టర్ల జిల్లా సమావేశం నిర్వహించారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా వడ్డేబోయిన వెంకటేశం ఆధ్వర్యంలో జిల్లా కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా ముత్యాల చంద్రకాంత్, ఉపాధ్యక్షులు దేవల్ల స్వామి, ప్రధాన కార్యదర్శిగా గాదెపాక రమేష్‌కోశది కారిగాబాస్కర్ ఈశ్వర్, ప్రచార కార్యదర్శిగా పంగ రాములు, కార్య వర్గ సభ్యులుగా భూపతి బాల్ చందర్, దేశపాక అంజయ్య, చింత కింది రమేష్, లింగాల సోమన్న, భూడిద రాములు, బాలచందర్, బాలరాజ్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

## మండల కుమ్మరి సంఘం కన్వీనర్ గా బొడ్డుపల్లి సైదులు

రామన్నపేట, జూలై 15 ప్రభాతవార్త
మండల కుమ్మరి సంఘం కన్వీనర్ గా బొడ్డుపల్లి సైదులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన జిల్లాల సంఘం కమిటీ సమావేశంలో ఈ మేరకు సంఘం జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ప్రకటించి నియామక పత్రాలను అందించారు. అలాగే సంఘం మండల కో కన్వీనర్ గా కొయ్యకూరి సైదులు లను వీరితోపాటు రామన్నపేట మండల సభ్యులుగా సిలివేరు సురేష్ స్వామి, పూసుకూరి నాగరాజు, తాదూరు జంగయ్య, రాచకొండ నరసింహులులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సంఘం జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. కుమ్మరి కులాభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేయాలని గ్రామ గ్రామాలలో ఉన్న కుమ్మరులను ముందుకు తీసుకురావాలని, కుమ్మరుల హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కో కన్వీనర్ ఒరుగంటి గోపాల్ , జిల్లా సభ్యులు తాదూరు ఆంజనేయులు, తాదూరు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి , ఎయిడ్స్ పై అవగాహన సదస్సు

.చివ్వేంల జూలై 15 ప్రభాతవార్త:




మండల పరిధిలోని మున్యా నాయక్ తండ గ్రామం లో హెచ్ఐవి బారిన పడకుండా ప్రజలందరికీ అవగాహన కల్పించాలని డా. భవాని సూచించారు. మున్యా నాయక్ తండ గ్రామ ప్రజలకు మంగళవారం అడ్వకేసి సెన్సిటైజేషన్ సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు జిల్లాలో తాము చేస్తున్న కార్యక్రమాలకు అందర్నీ సహకరించాలని కోరారు. అనంతరం సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ హెచ్చి నరేష్ మాట్లాడుతూ.. హెచ్ఐవి ఎయిడ్స్ అండ్ హెపటైటిస్ బి హెపటైటిస్ సి సిఫిలిస్ టీబీ గురించి వివరించి హెచ్ఐవి యాక్ట్ 2017 పై అవగాహన కల్పించారు అనంతరం పిహెచ్ వైద్యాధికారిని భవాని మాట్లాడుతూ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో హెచ్ఐవి స్క్రీనింగ్ పెంచాలని గుర్తించి వెంటనే వారిని సంపూర్ణ సురక్ష కేంద్రంలో నమోదు చేయించాలన్నారు. . ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ భవాని, డా. శశాంక్ , ఎంపీడీవో సంతోష్ కుమార్, ఎంపిఓ దయాకర్, ఐసిడిసి సూపర్వైజర్ సునీత పంచాయతీ కార్యదర్శి సునీత గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ పాండు, డి.ఎస్.ఆర్.సి కౌన్సిలర్ రాజన్ సర్ సిహెచ్ఓ వెంకటేశ్వర్లు, ఎంపిహెచ్ఎస్ టిఐఎన్జీవో రామచంద్రయ్య, ఆశా వర్కర్స్ ఏ నేమ్స్ సంపూర్ణ సురక్ష కేంద్ర మేనేజర్ హెచ్ నరేష్ ఔట్రీస్ వర్కర్ పి నరేష్ అండ్ డి ఉపేందర్ అంగన్వాడి టీచర్ ఆయాలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా మున్నూరు కాపుల ఓరియంటేషన్ శిక్షణ తరగతులు

### శిక్షణ తరగతుల నిర్వహణ హర్షనీయం
### .ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్







*కొండమల్లేపల్లి,15జూలై,ప్రభాతవార్త:*

కులమతాలకు అతీతంగా ఐక్యతతో ముందకు సాగితేనే రాజకీయ మనుగడ సాగుతుందని ప్రభుత్వం విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.మున్నూరుకాపులకు రాజకీయ పార్టీల తరహాలో ఓరియంటేషన్ శిక్షణ తరగతులు నిర్వహించడం శుభపరిణామమని అన్నారు. బడుగు బలహీనవర్గాలుఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. చందానగర్‌లోని సుప్రజా గార్డెన్స్‌లో మున్నూరుకాపులకు ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ తరగతుల సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. కార్యక్రమానికి మున్నూరుకాపుసంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తంరావు అధ్యక్షతవహించారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలోకూడా ఇలాంటి శిక్షణా తరగతులు నిర్వహించామన్నారు.మున్నూరుకాపుల నాయకత్వం గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని సూచించారు.ఆత్మగౌరవ భవనంకోసం గత ప్రభుత్వం మంజూరుచేసి 5కోట్ల రూపాయలు తిరిగి భవన నిర్మాణంకోసం మంజూరు అయ్యేలా కృషి చేస్తానని,అదేవిదంగా మున్నూరుకాపులు పేరు చివరన పటేల్ అని వచ్చేలా గెజిట్‌లో నమోదు అయ్యేలా కృషి చేస్తానని శ్రీనివాస్ హామీ ఇచ్చారు.సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తంరావు పటేల్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా మున్నూరుకాపుల సంక్షేమం కోసం సంఘ నిర్మాణ కార్యక్రమం ఉంటుందని అన్నారు.వామపక్షాలు తదితర పార్టీల తరహాలో మున్నూరుకాపులకు ఒకరోజు శిక్షణ తరగతులు నిర్వహించడం సంఘానికే గర్వకారణమన్నారు.టిపిసిసి పిసి మాజీ సభ్యులు విటల్, జలమండలి కార్పోరేషన్ మాజీ చైర్మన్ వి.ప్రకాష్,రౌతు కనకయ్య,మున్నూరుకాపుల విద్యావంతులవేదిక రాష్ట్రఅధ్యక్షుడు మల్లిఖార్జున్ ససాల ఓరియెంటేషన్ శిక్షణా తరగతులలో వివిద అంశాలపై బోధించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్,అపెక్స్ కమిటీ సభ్యులు మీసాల చంద్రయ్య,తూడి ప్రవీణ్,సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్‌లు డా.బుక్క వేణుగోపాల్, డా.జె.ఎన్.వెంకట్, చల్లా హరిశంకర్,మహిళావింగ్ ప్రెసిడెంట్ బండి పద్మ,కోశాధికారి సత్యనారాయణలు ప్రసంగించగా,ఉపాధ్యక్షులు వాసాల వెంకటేశ్వర్లు,రాష్ట్రంలోని నియోజకవర్గ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు,దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు కోట్ల జగదీశ్‌పటేల్,ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులే కబ్జాదారులు

**- గ్రామకంతం భూములు మాయం చేస్తున్న వైనం- బట్టుగూడెంలో మూడెకరాలు హాంఫట్**
**-కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన గ్రామస్తుడు- సర్వే చేసి బోర్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశం**
**- 500 గజాలకే బోర్డు ఏర్పాటు చేసిన కార్యదర్శి-.ఇదే అదునుగా కబ్జాకు పాల్పడుతున్న అక్రమార్కులు**





*చింతపల్లి,15జూలై,ప్రభాతవార్త:*

కంచే చేను మేస్తే కాపాడేదెవరు అన్నట్లుగా,ఎవరైనా ప్రభుత్వ భూములను కబ్జాచేస్తే కాపాడాల్సిన ప్రభుత్వ అధికారులే ప్రభుత్వ భూమిని కాజేయాలని చూస్తే ఇక ఎవరితో చెప్పుకోవాలని నల్లగొండ జిల్లాలోని ఓ గ్రామస్తులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.ఓవైపు పేదవాడు నివసించడానికి జానెడు జాగాలేక ఉండటానికి గూడులేక తీవ్ర ఇక్కట్లకు గురవుతుంటే మరోవైపు ప్రభుత్వంనుండి లక్షలు జీతం వెచ్చిస్తూ అన్ని సౌకర్యాలు పొందుతున్న సర్కారి నౌకర్లే భూకబ్జాదారులై ప్రభుత్వ భూములకు శఠగోపం పెడుతున్న సంఘటన విస్మయానికి గురి చేస్తుంది.వివరాల్లోకి వెళితే..నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం బట్టుగూడెంలో 3ఎకరాల గ్రామకంఠంభూమిని కొంతమంది వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకున్నారని, తక్షణమే వారిపై చర్యలు కఠిన తీసుకోవాలని గ్రామానికి చెందిన సరికొండ అనంతరామరాజు అధికారులను డిమాండ్ చేయగా,ఇదే విషయంపై మరో గ్రామస్తుడు కొల్లూరి రవిరావు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.దీంతో స్పందించిన కలెక్టర్ విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.కలెక్టర్ ఆదేశంతో ఎప్రిల్ 10న డిఎల్‌పివో,గ్రామ కార్యదర్శి ఎంక్వైరీ చేసి 3 ఎకరాలు ప్రభుత్వ భూమిగా తేల్చారు.ప్రభుత్వ భూమి అని అందులో బోర్డు ఏర్పాటు చేయమని కార్యదర్శిని డిఎల్ పివో ఆదేశించారు.కానీ కార్యదర్శి మాత్రం కేవలం 500గజాల భూమికే బోర్డు ఏర్పాటు చేయడంతో ఇదే అదనుగాభావించి కబ్జాదారలు కడీలు నాటి భూమిని కబ్జా చేశారు.దీంతో ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులే అక్రమార్కులకు అండగా ఉండటంతో ప్రభుత్వ భూములను యదేచ్ఛగా కబ్జా చేస్తున్నారని,ఈ కబ్జాదారుల్లో ప్రభుత్వ ఉద్యోగులే ఉండటంతో అధికారులుకూడా వారికి సహకరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.ఈ గ్రామకఠం భూమల్లోనే ప్రభుత్వ పాఠశాల ఉందని,ప్రస్తుతం బడి మూతబడటంతో ఆ స్థలాన్నికూడా కడీలునాటి కబ్జా చేశారని,మళ్లీ జూన్ 17న అనంతరామరాజు జిల్లా కలెక్టర్ఉ ఇలా త్రిపాఠికి ఫిర్యాదుచేయగా,ఉజూలై 7న ఎంపివో రవికుమార్ విచారణ జరిపారని, కబ్జాదారులను 10రోజుల్లో స్థలానికి సంబంధించిన పత్రాలను సమర్పించాలని కోరినట్లు గ్రామస్తులు చెబుతున్నారు.ఇదంతా చూస్తుంటే ప్రభుత్వ భూమిని కాజేసేందుకు అందరూ కంకణం కట్టుకున్నట్లుగా కనిపిస్తుందని,జిల్లా కలెక్టర్ స్వయంగా వచ్చి ఆక్రమించిన ప్రభుత్వ భూమిని వెంటనే స్వాధీనపరుచుకుని గ్రామ అవసరాలకు ఉపయోగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# దైవానుగ్రహంతోనే ఫలితం సాధించగలం



*గట్టుప్పల్,15జూలై,ప్రభాతవార్త:*

మన ప్రయత్నానికి ఫలితాన్ని ఇచ్చేది దైవానుగ్రహమేనని,భగవంతుని ఆశిస్సులు లేకుండా కృషి ఫలించదని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తెరట్‌పల్లి గ్రామంలో మంగళవారం జరిగిన శ్రీ రఘునందనస్వామి 40వ ఆరాధన ఉత్సవంలో మాట్లాడుతూ ఎన్నో జన్మలకు ఒక్కసారి మానవ జన్మ లభిస్తుందని,ఈ జన్మ నిర్విఘ్నంగా గడపాలంటే పరమార్థంతో జీవించాలని,డబ్బు సంపాదించడమేకాదు మంచి మనుషులను,ఆప్తులను సంపాదించడమే అసలైన సంపదని పేర్కొన్నారు.ఉత్సవాల్లో భాగంగా మళయాల స్వామి ఆశ్రమ పీఠాధిపతి దయానందగిరి స్వామివారి మంత్రోచ్ఛరణతో విష్ణుసహస్రనామ జానయజ్ఞం,గీతా పారాయణం, ఆధ్యాత్మిక సభలు నిర్వహించారు.

మహాత్ముల ప్రవచరాలు భక్తులను ఆకట్టుకున్నారు.అనంతరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్,మెరిట్ విద్యార్థులకు నగదు బహుమతులను పంపిణి చేశారు.పెద్దలకు శాలువాలతో సన్మానం చేశారు.ఉత్సవం అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శివానందస్వామి,పాల్ పవన్‌శర్మ,కమిటి చైర్మన్ తేలుకుంట్ల లక్ష్మయ్య,శివకేశవ ఆలయ చైర్మన్,ఐజెయు రాష్ట్ర కార్యదర్శి వర్కాల యాదగిరి,సత్యనారాయణ,యాదగిరిరెడ్డి,కాంగ్రెస్ నాయకులు,మాజీ సర్పంచ్ శ్రీశైలం,వెంకటరమణారెడ్డి,పద్మశాలి సంఘం అధ్యక్షుడు వెంకటేశం,కార్యదర్శి అశోక్,తదితరులు పాల్గొన్నారు.




## శివన్నగూడ ప్రాజెక్టు ముంపు చర్లగూడ గ్రామస్తులందరికీ ఇళ్ల స్థలాలు



*మర్రిగూడ,15జూలై,ప్రభాతవార్త:*

శివన్నగూడ ప్రాజెక్టు ముంపు గ్రామం చర్లగూడ ప్రజలందరికీ ఇళ్ల స్థలాలు త్వరలోనే అందజేయబడతాయని,ఎలాంటి అపోహలు నమ్మవద్దని,ప్రాజెక్టు పనులు నిలిపివేయకుండా సహకరించాలని చండూరు ఆర్డీవో శ్రీదేవి అన్నారు.మంగళవారం ప్రాజెక్టు పనులను అడ్డుకొని నిలిపివేసిన ప్రజలను ఉద్దేశించి ప్రభుత్వంనుండి రావలసిన ఇండ్లస్థలాలు తక్షణం అందజేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.అనంతరం మర్రిగూడ తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ చింతపల్లి మండలం వర్గాల గ్రామంలో సర్వేనెంబర్ 173లో 35ఎకరాలలో 331 చర్లగూడ బాధితులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించబడతాయని తెలిపారు.అందుకోసం తక్షణం సంబంధిత అధికారులచేత సర్వేలుకూడా చేయడానికి రంగం సిద్ధం చేసినట్లు తెలిపారు.అందువల్ల పనులను అడ్డగించకుండా అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడ తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు,ఈఈ బి.రాములు,డిఈలు జై కాశీం,సురేందర్ రెడ్డి,రాఘవ కన్‌స్ట్రక్షన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## కెజిబివిలో ఘనంగా వనమహోత్సవం



*చండూరు,15జూలై,ప్రభాతవార్త:*

చండూరు మున్సిపాలిటీలోగల కస్తూరిబా గాంధీ పాఠశాలలో వనమహోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా పాఠశాలలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు మంజుల,వార్డ్ ఆఫీసర్స్,ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్, బిల్‌కలెక్టర్స్,కార్యాలయ సిబ్బంది,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## గట్టుప్పల్‌లో పర్యటించిన మండల ప్రత్యేక అధికారి

*గట్టుప్పల్,15జూలై,ప్రభాతవార్త:*



పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని,హరితాహారం కింద విరివిగా మొక్కలు నాటాలని మండల ప్రత్యేక అధికారి రాజశేఖర్ అధికారులకు సూచించారు. మంగళవారం పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశం పలు కీలక అంశాలు సమీక్షించారు. పారిశుద్ధ్యం,హరితాహారం కార్యక్రమాలతోపాటు ఇంతవరకు ప్రారంభించని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై చర్చించారు.ప్రతి రోజుపారిశుద్ధ్య కార్యక్రమాలు చేయాలని,హరితాహారంలో భాగంగా విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు.అనంతరం ఆయన మండలంలో పర్యటించారు.మండల కేంద్రంలోని ఎస్టీహాస్టల్,జిల్లా ప్రభుత్వఉన్నత పాఠశాలను తనిఖీ చేసి మద్యాహ్న భోజన పదార్థాల నాణ్యతను పరిశీలించారు.విద్యార్థులకు మంచి ఆహారం అందించేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.హాస్టల్,పాఠశాల ఆవరణను శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యమ్రంలో ఎంపిడివో జె.మాధవరెడ్డి,మండల విద్యాధికారి అమృతాదేవి,ఎస్టీ హాస్టల్ వార్డెన్ వీరాంజనేయులు,పంచాయతీ కార్యదర్శి ఎండి షఫీ, పాల్గొన్నారు.

# భూస్వాముల కుట్రల నుండి బొప్పారం గ్రామ పేదల భూములను కాపాడాలి

**ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి డిమాండ్**



**ప్రభాతవార్త కేతేపల్లి జూలై 15** 2000 సంవత్సరంలో నాటి తెలుగుదేశం ప్రభుత్వం కేతపల్లి మండలం బొప్పారం గ్రామంలో సర్వే నెంబర్లు 175 నుండి 190 వరకు 50 ఎకరాల ప్రభుత్వ భూమిలో భూమిలేని నిరుపేదలకు ఇచ్చిన చెట్టు పట్టాల ఆధారంగా 25 సంవత్సరాలుగా పేదలు సేద్యం చేస్తున్నారు. 1960లో మూసి ప్రాజెక్టుకు తమ భూముల్ని విక్రయించిన భూస్వాములు మళ్లీ భూముల పైకి వచ్చి పేదలను భయభ్రాంతులను చేయడాన్ని పోలీసు, రెవెన్యూ పేదలకు రక్షణ కల్పించాలని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు సేద్యం చేస్తున్న అర్థ ఎకరానికి రైతుబంధు పట్టాలను ఇవ్వాలని ప్రజా పోరాట సమితి పి ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి డిమాండ్ చేశారు, ఈరోజు నల్లగొండలోని ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తూ పేదలను ఉద్దేశించి మాట్లాడారు, గత మూడు సంవత్సరాలుగా తప్పుడు రికార్డులతో పేదల భూమి తమదే అని భూముల యొక్క హద్దులు చెరిపివేయడం, నీటి పైపులను ధ్వంసం చేయడం లాంటి వాటితో పేదలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలను గ్రామానికి చెందిన తునికేష్ జగన్మోహన్ రెడ్డి తదితరులు వ్యవహరిస్తున్నారని 1952 ఖాసరా రికార్డును చూడడం కాకుండా 1960లో మూసి ప్రాజెక్టుకు వారు విక్రయించిన భూముల ఆధారంగా ఇవి పేదలవని రెవెన్యూ తేల్చాలని అయన అన్నారు. ప్రతిసారి భూస్వాములకు అవకాశం లేకుండా పేద ప్రజల భూములుగా వాటిని డిక్లేర్ చేయాలని ఆయన కోరారు, 1960లో మూసికి విక్రయించిన భూములను నీటి పారుదల శాఖ వీటిని సవాల్ చేసి నిలబడాలని భూస్వాములకు లొంగిపోవద్దని, రెవెన్యూ శాఖ ప్రత్యక్ష పరిశీలన జరిపి పేదల హక్కులను నిలబెట్టి రైతుబంధు పట్టాలు ఇచ్చేందుకు కృషి చేయాలని ఆయన కోరారు, ఈ ధర్నాలో ప్రజా పోరాట సమితి పిఆర్పిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం జలంధర్, పి ఆర్ పి ఎస్ సి జిల్లా ఉపాధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, దుర్గం మల్లయ్య దుర్గం పరశురాములు, దుర్గం లింగయ్య, దుర్గం జానకి రాములు, దుర్గం కాశి రాములు, డంకెల మల్లయ్య, గుండగోని రాములమ్మ మరియు పేదలు పాల్గొన్నారు.




# నైపుణ్యాలుంటేనే మెరుగైన ఉపాధి

**డా. బెల్లి యాద ప్రధానాచార్యులు**




**నకిరేకల్ .ప్రభాతవార్త .జూలై 15** నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం రోజు కళాశాల కె రీర్ గైడెన్స్!! ప్లేస్మెంట్ సెల్ నిర్వహించిన ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవానికి అధ్యక్ష వహించి మాట్లాడిన ప్రధానా చార్యులు డాక్టర్ .బెల్లి. యాదయ్య కృత్రిమ మేధస్సు విజ్ఞాన రంగాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్న ప్రస్తుత తరుణంలో విద్యార్థులుమార్కులు గ్రేడులతోనే సరిపెట్టు కోకుండా అధునాతన డిజిటల్ నైపుణ్యాలు పెంపొందించు కోవాలి పరిశ్రమలు, మార్కెట్ కష్టపడటంతోపాటు పని నైపుణ్యాలు కలిగిన ప్రతిఒక్కరికీ మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయని, కేవలం శాస్త్ర సాంకేతిక అధునాతన నైపుణ్యాలు కొరవడటం మూలంగానే యువత నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సైతం నైపుణ్యాభివృద్ధి సంస్థల ఆధ్వర్యంలో నైపుణ్యాల్ని పెంపొందించేందుకు రూపొందించిన టాస్క్, సంకల్ప్ వంటి కార్యక్రమాలను యువత ఉపయోగించు కొని ఉద్యోగాల్లో స్థిరపడవచ్చునని ప్రధానాచార్యులు అన్నారు. కార్యక్రమానికి కెరీర్ గైడెన్స్ సెల్ !! ప్లేస్ మెంట్ సెల్ కన్వీనర్ ఎం. శ్రీనివాసాచారి అనుసంధానకర్తగా వ్యవహరించగా వైస్ ప్రిన్సిపాల్ నాగు, అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్, హరిత, మధుసూదన్ రెడ్డి, శంకర్, నర్సింహాచారి, శ్రీను, ఉపేందర్, శివశంకర్, కార్యాలయ సిబ్బంది సుదర్శన్, కార్తీక్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఖి రీడింగ్, రైటింగ్, స్పీకింగ్, థింకింగ్, మేకింగ్ స్కిల్ సెట్ పై నిర్వహించిన పోటీలలో విజేతలు కీర్తన, శ్రావణి, శివ ప్రసాద్, మానస, సాయినాథ్ లకు ప్రధానాచార్యులు నగదు బహుమతులను అందించారు.

# రాజీవ్ యువ వికాసం నిధులు విడుదల చేయాలి

**డివైఎఫ్ఐ చిట్యాల మండల ఉపాధ్యక్షుడు కూనూరు గణేష్**

**చిట్యాల రూరల్, జూలై 15, ప్రభాతవార్త :** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం నిధులను వెంటనే విడుదల చేయాలని డివైఎఫ్ఐ చిట్యాల మండల ఉపాధ్యక్షుడు కూనూరు గణేష్ డిమాండ్ చేశారు. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పథకాన్ని ప్రారంభించినట్లు ప్రభుత్వం ప్రకటించి దరఖాస్తులు స్వీకరించినప్పటికీ ఇప్పటి వరకు అమలులో ఎలాంటి పురోగతీ లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 16 లక్షల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేశారని, వారికి మద్దతుగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే ఈ పథకానికి నిధులు మంజూరు చేయాలని, లేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో యువతతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని మంగళవారం ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

*చిట్యాల రూరల్, జూలై 15, ప్రభాతవార్త:*



చిట్యాల మండలం వనిపాకల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 50 మంది విద్యార్థులకు మంగళవారం స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ బ్యాగులు చిట్యాల పట్టణంలోని లయోలా హైస్కూల్‌లో 2007-08 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు తమ సొంత డబ్బులతో కొనుగోలు చేసి బహూకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాణాల శీనయ్య చారి మాట్లాడుతూ చిట్యాలకు చెందిన పూర్వ విద్యార్థులు తమ సేవా దృక్పథాన్ని చాటుతూ మా పాఠశాలకు వచ్చి, మా విద్యార్థులకు బ్యాగులు అందజేయడం అభినందనీయం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆశిస్తున్నాం అని పేర్కొన్నారు. విద్యార్థులు చదువులో ముందుకు సాగి, భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సయ్యద్ ఇమ్రాన్, మిడిదొడ్డి కరుణాకర్, బోయ సురేష్, ఏనుగు రామకృష్ణ, యాస రాజశేఖర్ రెడ్డి, బొప్పని లవ్ కుమార్, ఉపాధ్యాయులు దంతూరి సైదులు గౌడ్, గంపల రవీందర్ రెడ్డి, చొల్లేటి నరసింహ చారి, కవిత, జ్యోతి, నజీరున్నీసా, విజయ, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని నిరసన

*చిట్యాల, జూలై 15, ప్రభాతవార్త*



మున్సిపాలిటీలోని పదో వార్డులో 100 కేవీఏ ట్రాన్స్ఫార్మర్ బిగించి లో ఓల్టేజి సమస్యను కోరుతూ గతంలో నిరసనలు వినతి పత్రాలు అందజేయడంతో ట్రాన్స్ఫార్మర్ను మంజూరు చేశారని బిజెపి నాయకుడు చికిలంమెట్ల అశోక్ తెలిపారు. మంజూరు చేసిన నేటి వరకు ట్రాన్స్ఫార్మర్ బిగించకపోవడంతో కాలనీ వాసులు విద్యుత్ ఉపకరణాలను తరచూ కాలిపోతూ ఆర్థికంగా నష్టపోతున్నారని ఆయన తెలిపారు. విద్యుత్ అధికారులు ఇకనైనా మేల్కొని ట్రాన్స్ఫార్మర్ బిగించాలని డిమాండ్ చేస్తూ కాలనీవాసులతో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడానికి నిర్మించిన దిమ్మె వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నరసింహ స్వామి, గుండెగోని మల్లయ్య, కొత్తకొండ శోభ, ఎర్ర రాధిక, పురం పార్వతమ్మ, నరసింహ, సత్తయ్య, వెంకటయ్య లతోపాటు బిజెపి నాయకులు కన్నెబోయిన మహలింగం, కందటి చంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

# ఆర్థిక సహాయం అందచేత

*చిట్యాల, జులై 15, ప్రభాతవార్త*

మున్సిపాలిటీలోని రెండో వార్డులోని అయూబ్ నగర్ కాలనీకి చెందిన ఎస్కే సలీం అనారోగ్యంతో మరణించారు. మంగళవారం సలీం కుటుంబ సభ్యులను మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మాజీ వార్డ్ కౌన్సిలర్ కోనేటి కృష్ణ, ఎస్కే కరీం, కోమటిరెడ్డి అమరేందర్ రెడ్డి, గంట శ్రీనివాసరెడ్డి, సిలివేరు శేఖర్, రెముడాల మధు, పాల శివ, కుక్కల దిలీప్, సంత్ సింగ్ తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తా

**పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి**



**పెద్దవూర జూలై 15 ప్రభాతవార్త** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తన వంతుగా కృషి చేస్తానని పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి అన్నారు. మంగళవారం రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు పిఆర్టియు పెద్దవూర మండల శాఖ నిర్వహించిన సభ్యత్వ నమోదు ముగింపు కార్యక్రమానికి జిల్లా ప్రధానకార్యదర్శి మేకల జానారెడ్డి హాజరై, మండల విద్యాధికారి తరి రాము అధ్యక్షతనలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పెద్దవూర లోమాట్లాడుతూ త్వరలోనే ఉపాధ్యాయులకు పదోన్న తులు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కేజీబీవీ పాఠశాల ల సమయ పాలనలో మార్పు కోసం ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. అలాగే పెండింగులో ఉన్న కరువు భత్యాలు విడుదలకు కృషి చేస్తున్నా మన్నారు. అలాగే క్యాష్లెస్ ఆరోగ్య కార్డులు అందించేందుకు రాష్ట్ర సంఘం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో, రాష్ట్ర అసోసియేషటి అధ్యక్షులు నామిరెడ్డి వెంకటరెడ్డి, మండలఅధ్యక్షుడు ఇరుమాది పాపిరెడ్డి, ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, రాష్ట్ర అసోసియేట్అధ్యక్షులు వడ్లపల్లి వెంకటేశ్వ ర్రెడ్డి, మేదరి దేవేందర్ జిల్లా నాయకులు, గవ్వ హిమవంత రెడ్డి మండల నాయకులు, ఎండి నజీముద్దీన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ అధ్యక్షుడు దండ వీరారెడ్డి జిల్లా ఉపాధ్యాక్షురాలు శ్రీమతి లక్ష్మీ ప్రభ ,శ్రీ కళా రామమూర్తి , కాశం శ్రీనివాస్, , వై నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదనంతో నలుగురికి చూపు అందియవచ్చు



**చిట్యాల, జులై 15, ప్రభాతవార్త** నేత్రదానంతో నలుగురికి చూపు అందించని లయన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల ప్రధాన కార్యదర్శి రేగులగడ్డ నరసింహ, కోశాధికారి శ్రీకాంత్ లు అన్నారు. మంగళవారం పట్టణానికి చెందిన దోనూరు బుచ్చిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు, విషయం తెలిసిన క్లబ్ సభ్యులు వారి కుమారుడు జితేందర్ రెడ్డి ని కలిసి నేత్రదానం గూర్చి వారికి వివరించారు. నిద్రతనం చేయడానికి కుటుంబ సభ్యులు అంగీకరించడంతో నల్లగొండ నుండి ఐ డొనేషన్ సెంటర్ కోఆర్డినేటర్ చిరునవ్వుల చంద్రశేఖర్ సిబ్బంది నేత్రదానం సేకరించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి కుటుంబ సభ్యులను అభినందించారు. లయన్స్ క్లబ్ చిట్యాల సభ్యులు వరకాంతం భాస్కర్ రెడ్డి, జూలకంటి వేణుగోపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# అసమానతలు లేని సమాజ నిర్మాణమే కమ్యూనిస్టు లక్ష్యం

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**






**దేవరకొండ, జూలై 15, ప్రభాతవార్త:** అసమానతలు లేని సమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల లక్ష్యమని, కమ్యూనిజానికి అంతం లేదని, మానవ సమాజం ఉన్నంతవరకు కమ్యూనిజం ఉంటుంది అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం పట్టణంలో ముదిగొండ రోడ్డులో ఉన్న సాయి రమ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సిపిఐ నల్లగొండ జిల్లా 23వ మహాసభలో ఆయన మాట్లాడారు. ప్రపంచంలో అత్యంత శ్రమజీవులు, కార్మికులు కలిగిన పెద్ద పార్టీ కమ్యూనిస్టు అని, ప్రపంచంలో ఏ దేశంలో నైనా కమ్యూనిస్టులు ఉంటారని గుర్తు చేశారు, కాంగ్రెస్ బిజెపి లాంటి ఇతర బూర్జువా పార్టీలు వారి ప్రాంతాలకు మాత్రమే పరిమితం అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేస్తుందని, పేదల పక్షాన నిలబడేది ఎర్ర జెండా పార్టీ అని కొనియాడారు. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను అమిత్ షా 2026 మార్చి వరకు అంతం చేస్తామని చెప్పడం దుర్మార్గం అని ఆరోపించారు. ఎన్నికల పొత్తుల్లో భాగంగా రాష్ట్రంలో కాంగ్రెస్ కి మద్దతు ఇచ్చినప్పటికీ జిల్లాలో ఉన్న ప్రధానమైన సమస్యలపై పోరాడవలసిన అవసరం కమ్యూనిస్టులకు ఉందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సిపిఐ పార్టీ అనేక సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఉందని , నాడు నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపిన మహోత్తరమైన చరిత్ర జిల్లాకే దక్కిందన్నారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను ప్రభుత్వం పూర్తి చేయకుంటే జిల్లాలో దిగ్బంధం చేసేందుకు పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 26న ఖమ్మం జిల్లాలో జరిగే సిపిఐ 100 వసంతాల జాతీయస్థాయి ముగింపు బహిరంగ సభకు దేశం నలుమూలల నుండి లక్షలాదిమంది తరలి వస్తున్నారని, నల్లగొండ జిల్లా నుండి కూడా లక్షలాదిమంది కమ్యూనిస్టులు తరలి రావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు . మహాసభకు ముందు సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి సిపిఐ పతకాని ఎగురవేశారు.

**ఆపరేషన్ కగార్ పేరుతో కమ్యూనిజాన్ని అంతం చేయలేరు**

కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో కమ్యూ నిజాన్ని అంతం చేయాలని చేస్తున్న కుట్రలు సమంజసం కాదని కమ్యూనిజం అజేయమని కమ్యూనిజానికి అంతం లేదని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దేశంలో మతోన్మాదం రోజురోజుకు పెట్రేగి పోతుందని అధికారం ఓట్ల కోసం బిజెపి మతోన్మాద ఎజెండా ఎంచుకొని ప్రజలకు మధ్య చిచ్చు పెట్టి అధికారం కోసం పాకులాడు తుందని, దేశ యువత ప్రజాస్వామ్య వాదులు ఆలోచించి బిజెపి చేసే కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

**పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి కాల పరిమితి, అధిక నిధులు కేటాయించాలి**

కెసిఆర్ ప్రభుత్వం గత పదేళ్లలో జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఆరోపించారు. డిండి ఎత్తిపోతల పథకానికి హడావుడిగా శంకుస్థాపన చేసినప్పటికీ డిపిఆర్ ఆమోదించకుండా ప్రాజెక్టుకు ఎక్కడి నుండి నీరు తెస్తారో అనేది స్పష్టత లేకుండానే ప్రారంభించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్టుకు 1800 కోట్లు కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందని, కేవలం నిధులు కేటాయించడమే కాకుండా కాల పరిమితి ప్రకటించి అధిక నిధులు కేటాయిస్తే తప్ప పూర్తి కాదని పేర్కొన్నారు. గోదావరి జలాలను ఆంధ్ర ప్రాంతానికి తరలించుకోవాలనే ప్రయత్నంలో భాగంగానే బనకచర్ల ప్రాజెక్టు ప్రస్తావన ముందుకు వస్తుందని బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ కరువు పీడితతో అనేక ఇబ్బందులు పడ్డ ప్రజలకు ఫార్మా కంపెనీల ద్వారా కాలుష్యం వెదజల్లుతుందన్నారు. ఇప్పటికే చౌటుప్పల్ లాంటి ప్రాంతం కాలుష్యంతో ప్రజలు అనారోగ్యాలకు గురై ఇబ్బందులు పడుతున్నారని ఈ ఫార్మా కంపెనీలను రాకుండా అడ్డుకోవాలన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం మహాసభలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించబోతున్నామని స్పష్టం చేశారు. జరిగిన మహాసభలో పల్లా దేవేందర్ రెడ్డి, పి . వెంకటేశ్వర్లు, బొల్లె మంజుల అధ్యక్షత వహించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు మల్లెపల్లి ఆదిరెడ్డి, బుజ్జిని రత్నాకర్ రావు, ఉజ్జిని యాదగిరిరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ అంజయ్య నాయక్, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, నాయకులు శ్రావణ్ కుమార్, పబ్బు వీరస్వామి, అంజ చారి, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, నరసింహ, రామచంద్రం, రామలింగయ్య, వలమల్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




# నిర్దేశించిన సమయంలో గా వనమహోత్సవం కింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలి

**ఎంపీడీవోలకు సూచించిన స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్**



**నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త. జూలై 15** ప్రతి వారం నిర్వహించే వారాంతపు సమీక్షలో భాగంగా మంగళవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీడీవోలతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో సోక్ పిట్ల నిర్మాణం పాఠశాలలు ,అంగన్వాడి కేంద్రాలలో న్యూట్రి గార్డెన్ల పెంపకం, వనమహోత్సవం కింద గుంతలు తవ్వడం, మొక్కలు నాటడం, నర్సరీలను చేపట్టడం, స్వచ్ఛభారత్ కింద పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ ,ఇందిరమ్మ ఇండ్లల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణ, వర్మి కంపోస్ట్ తయారీ, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశానికి గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి,డిపిఓ వెంకయ్య, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, పంచాయతీరాజ్ ఈ ఈ ,ఇతర అధికారులు, తదితరులు హాజరయ్యారు .

# మాచన" లేఖ కు రాష్ట్రపతి స్పందన



**నల్గొండ .ప్రభాతవార్త .జూలై 15** జన హితం కోరుతూ.. లేఖ రాసిన ఓ వ్యక్తి ప్రార్థన కు రాష్ట్రపతి సానుకూలంగా స్పందించారు.విద్యా సంస్థల వద్ద పొగాకు నియంత్రణ కు చర్య తీసుకోవాలని టుబాకో కంట్రోల్ బోర్డ్ ను ఆదేశించారు. పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ ప్రవృత్తి గా 22 ఏళ్లుగా పొగాకు నియంత్రణ కు విశేష కృషి చేస్తున్నారు.ఈ కోవ లో నే.. మే ,జూన్ నెల ల్లో భారత రాష్ట్రపతి కి లేఖ రాశారు.మేడం విద్యార్థులు,యువత పొగాకు ఉత్పత్తుల కు అలవాటు కావడానికి కారణం విద్యా సంస్థల వద్ద పొగాకు ఉత్పత్తుల ను విక్రయించడమే.కావునా దయచేసి స్కూళ్లు,కాలేజీల వద్ద సిగరెట్, బీడీ గుట్కా వంటి పొగాకు ఉత్పత్తుల విక్రయాన్ని నిషేధించాల్సిన అవసరం ఉందని వేడుకుంటూ..మాచన రఘునందన్ రాష్ట్రపతి కి రాసిన లేఖలో వివరించారు. విద్యార్థులు,యువత శక్తి నిర్వీర్యం కావద్దు అంటే పొగాకు నియంత్రణ ఆవశ్యమని రఘునందన్ రాష్ట్రపతి కి లేఖ ద్వారా విన్నవించారు.దేశం లో భావి భారత పౌరులను తీర్చి దిద్దే ఎన్నో విద్యా సంస్థలు ఉన్నాయి.ఆయా పాఠశాలలు , కళాశాలల వద్ద దయచేసి సిగరెట్,బీడీ గుట్కా వంటి పొగాకు ఉత్పత్తుల విక్రయాన్ని నిషేధించండి అంటూ ఈ మెయిల్ చేయడం తో పాటు,రాష్ట్రపతి భవన్ అధికారిక వెబ్ సైట్ లో ప్రార్థన ను సమర్పించారు.ఈ విజ్ఞప్తి కి రాష్ట్రపతి భవన్ సానుకులంగా స్పందించింది.తనకు ఈ మెయిల్ ద్వారా ప్రత్యుత్తరం పంపారని. పొగాకు నియంత్రణ బోర్డు వారు సైతం తనకు ఫోన్ చేసి రాష్ట్రపతి ఆదేశాలను ఆమలు చేస్తున్నట్టు మాచన రఘునందన్ మంగళవారం నల్లగొండ లో వెల్లడించారు. ప్రజా హితం కోరుతూ..రాష్ట్రపతి కి ఈ మెయిల్ ద్వారా..పొగాకు నియంత్రణ ఆవశ్యకత ను సవివరంగా రాష్ట్రపతి భవన్ కు వివరించినట్టు "మాచన" చెప్పారు.కాగా.. విద్యార్థులు గా ఉన్నపుడే యువత ను చెడు అలవాట్లకు గురి కాకుండా చూడాల్సిన అవసరం ఉందని, తమ పిల్లల్ని లక్షలు వెచ్చించి చదువు"కొనే"లా చేస్తున్న తల్లి దండ్రులు..వారు స్కూల్ ,కాలేజ్ ల వద్ద ఏ దురలవాట్లకు "గురి" అవుతున్నా..రో అంతగా పట్టించుకోక పోవడం తో పాటు. అడిగినంత పాకెట్ మనీ ఇచ్చి ,చెడు అలవాట్లకు ఆజ్యం పోసిన వారు అవుతున్నారని రఘునందన్ ఆవేదన వ్యక్తం చేస్తూ..భారత రాష్ట్రపతి కి 42 పేజీల, వివిధ దిన పత్రికల వార్తల ను కూర్చి రాష్ట్రపతి భవన్ కు రిజిస్టర్డ్ పోస్ట్ కూడా చేశారు.దీంతో మంగళవారం నాడు రాష్ట్రపతి భవన్ సానుకులంగా స్పందించింది.పొగాకు నియంత్రణ లో మాచన ప్రార్థనను పరిశీలించి నట్టు..సదరు సూచన ను కామర్స్ విభాగానికి,ఆరోగ్య శాఖ లకు ఈ విషయాన్ని ప్రాధాన్య త తో పరిశీలించి తగు చర్య తీసుకోవాల్సిందిగా కోరుతూ..ఆయా శాఖ లను ఆదేశించినట్టు ఈ మెయిల్ ద్వారా "మాచనకి కు తెలియపరిచారు

# జిల్లా పోలీస్ కార్యాలయంలో గడువు తీరిన కంప్యూటర్లు,ఫర్నిచర్ వేలం

**జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్**



**నల్గొండ .ప్రభాతవార్త .జూలై 15 జిల్లా** పోలీస్ కార్యాలయంలోని గడువు తీరిన వివిధ రకాల పాత టెంట్లు,ఐటీ విభాగానికి చెందిన కంప్యూటర్లు, పర్నిచర్ వేలం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ వేలం తేది 19072025 శనివారం రోజున ఉదయం 10.00 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ వేలంలో వివిధ రకాల పాత టెంట్లు,ఐరన్ లీడింగ్ చైన్స్, కార్పెట్లు, హెల్మెట్లు, ఐటీ విభాగానికి చెందిన పర్నిచర్, కంప్యూటర్లు, ప్రింటర్లు, తదితర విడి విభాగాలు వేలం వేయనున్నారని అన్నారు. వేలంలో పాల్గొనేవారు శనివారం రోజున ఉదయం 10 గంటలకు జిల్లా కార్యాలయంలో నిర్వహించే వేలంలో పాల్గొనగలరని తెలిపారు. పూర్తి వివరాల కొరకు వెల్ఫేర్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సంతోష్ ని సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 8712670169

# కస్తూరిబా పాఠశాల, ప్రాథమిక పాఠశాల భవిత కేంద్రము ఆకస్మిక తనిఖీ

**.. మండల ప్రత్యేక అధికారి... శ్రీమతి కృష్ణవేణి.**

**నిడమనూరు ప్రభాతవార్త జూలై 15** మండలకేంద్రం లో కస్తూరిబా పాఠశాలను మంగళవారం మండల ప్రత్యేక అధికారి కృష్ణవేణి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. అనంతరం కస్తూరిబా గాంధీ పాఠశాలలో టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి విధులను సక్రమంగా నిర్వహించాలని అన్నారు. విధుల పట్ల వహించినట్లయితే వారిపై జిల్లా కలెక్టర్ కు నివేదికలు సమర్పించవలసి ఉంటుందని హెచ్చరించారు. పాఠశాలలో ఆఫీస్ ఆర్డర్ ప్రకారం రిజిస్టర్ మైంటైన్ చేయాలని, డ్యూటీ రిజిస్టర్ మైంటైన్ చేయాలని, రిజిస్టర్ నమోదు చేసి సంతకాలు చేయాల్సిన ఆదేశించారు. స్టాక్ రూమ్ లో రిజిస్టర్ స్టోర్ నిలువ సమానంగా రికార్డులు మెయింటైన్ చేయాలని అకౌంటెంట్ కు సూచనలు చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం ఏర్పాటు చేయాలని, శుభ్రతను పాటించాలని, రుచికరమైన భోజనం అందించాలని వంట మనుషులకు మండల ప్రత్యేక అధికారి పలు సూచనలు ఇచ్చారు. అనంతరం ప్రాథమిక పాఠశాల, భవిత కేంద్రంను ఆకస్మిక తనిఖీ చేసి డ్రాయింగ్ బొమ్మలను, ఆట వస్తువు లు పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎల్ వెంకన్న కేజీబీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ పద్మారాణి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిపక్షాలు ప్రత్యర్థులే కానీ శత్రువులు కారు

## - 2047 కల్లా ప్రపంచంలో మనదే అగ్రస్థానం - రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీదే అధికారం.

### - బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు..

*కోదాడ, జులై 15, ప్రభాతవార్త:*

2014 నుంచి ప్రధాని మోడీ నేతృత్వంలో భారత్ విద్య, వైద్య, రక్షణ, ఆర్థిక ,సాంకేతిక రంగాలలో రికార్డు స్థాయిలో అభివృద్ధి దశకు చేరి ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామ చందర్ రావు స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. కోదాడ మండలం నల్లబండగూడెం గ్రామానికి చెందిన తాను సొంత ప్రాంతంపై మమకారంతో బాధ్యత స్వీకరించిన అనంతరం చేపట్టిన తొలి పర్యటన ఇదేనన్నారు. ఇక్కడి జ్ఞాపకాలు తనకెప్పుడూ మధురస్మృతులేనన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పది సంవత్సరాల కాలంలో రహదారుల విస్తరణ శర వేగంగా జరిగిందని రాష్ట్రంలో 13 జాతీయ రహదారులు వందల కోట్లతో నిర్మాణాలు జరిగాయన్నారు. రైల్వే వ్యవస్థరోల్ మోడల్ గా రూపాంతరం చెందిందని, వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇతర దేశాల ఎదుటచేయి చాచాల్సిన దుస్థితి ఉండేదని, ఇప్పుడు బిజెపి పాలనలో మనమే పేద దేశాలకు అన్ని రంగాలలో సహాయం చేస్తున్నామన్నారు. 56 దేశాలకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఘనత మన దేశానికి దక్కుతుందన్నారు. ప్రపంచ దేశాలలో మన దేశ ప్రతిష్ట పతాక స్థాయిలో



ఉందని, నాలుగుముస్లిం దేశాలలో ప్రధాని మోడీ అత్యున్నత పురస్కారం పొందిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కరోనా సమయంలో దేశంలోని 140 కోట్ల మందికి ఉచితంగా కరోనా వ్యాక్సిన్ ను సరఫరా చేయడమే కాక ప్రపంచంలోని 150 దేశాలకు ఉచితంగా వ్యాక్సిన్ ని పంపిణీ చేసిన చరిత్ర మనకుందన్నారు. స్వదేశీ పరిజ్ఞానంతో విమానాలు, సబ్మెరిన్లు, ఆయుధ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవటమే కాక ఇతర దేశాలకు సరఫరా చేసే స్థాయికి మన దేశం ఎదిగిందంటే అందుకు బిజెపి ప్రభుత్వమే కారణమన్నారు. ప్రపంచంలో నాలుగవ ఆర్థిక పరిపుష్టి గల దేశంగా ఎదిగింది అన్నారు. బిజెపి నేతృత్వంలో 2047 కల్లా భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థి దశ నుంచి ఇప్పటివరకు తమ పార్టీ ఏ బాధ్యత అప్పగించినప్పటికీ నిబద్ధతగా పనిచేశానని, నమ్మిన సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లటమే నాయకత్వ లక్షణం అన్నారు. దూకుడుగా వ్యవహరించటం అంటే బూతులు మాట్లాడడం, వివాదాలు సృష్టించటం. దాడులు చేయటం కాదని, రాజకీయ నేతలు ప్రజాస్వామ్య యుతంగా వ్యవహరించాలని, పార్టీ తమకుఅదే నేర్పిందన్నారు. ప్రతిపక్షాల నేతలు ప్రత్యర్థులే కానీ శత్రువుల కారని, వ్యక్తిగత దూషణ సరికాదన్నారు. రాష్ట్రంలో తమ పార్టీ ఇప్పటికే రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చే స్థాయికి ఎదిగిందని, స్థానిక సంస్థల్లో తమ సత్తా చాటుతామన్నారు. ఎన్నికలలో ధన ప్రవాహం నిలువరించబడితేనే ప్రజాస్వామ్యం ఫరీడవిల్లుతుందని, ఈ అంశంపై ప్రతి ఒక్కరు ఆలోచించాలన్నారు. సమాజంలో జరుగుతున్న అంశాలలో సామాజిక మాధ్యమాల దుష్ప్రభావంతో ఏది వాస్తవమో తెలుసుకునే పరిస్థితి లేదని, సామాజిక మాధ్యమాలు స్వీయ నియంత్రణ పాటించి వాస్తవాలను ప్రజలకు స్పష్టీకరించాలని హితవు పలికారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, పాండురంగారావు తో పాటు పలు అసోసియేషన్ల బాధ్యులు రామచంద్రరావును పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు . ఈ సమ్మేళనంలో డాక్టర్ జాస్తి సుబ్బారావు, బిజెపి నాయకులు సంకినేని వెంకటేశ్వరరావు, చల్లా శ్రీలత రెడ్డి, అక్కిరాజు యశ్వంత్, వెంకటరామయ్య, జుట్టు కుండ సత్యనారాయణ, నూనె సులోచన, కనగాల నారాయణ , నాగాచారి, డాక్టర్ రంగాచారి, డాక్టర్ రాఘవరావు, బొలిశెట్టి కృష్ణయ్య, కిట్టు, న్యాయవాదులు ఎస్ ఆర్ కె మూర్తి, మేకల వెంకట్రావు, కిట్స్ కళాశాల చైర్మన్ నీల సత్యనారాయణ, పందిరి నాగిరెడ్డి, ఏం సైదేశ్వర రావు, చెన్నకేశవరావు, బిజెపి నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# అధికారులు చెప్పిన ధరలు చెల్లించాలి

### .... తప్పులు లేకుండా భూభారతి దరఖాస్తులు పరిష్కరించాలి
### ... డైనింగ్ హాలు, భోజన నిర్వహణ పట్ల కలెక్టర్ అసంతృప్తి

*రాజపేట, జూలై 15 ప్రభాతవార్త*

రాజపేటలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలను, బూరుగుపల్లి ఇందిరమ్మ ఇండ్లను, భూభారతి దరఖాస్తుల పరిష్కార వివరాలను మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. గురుకుల పాఠశాల కళాశాలలో డైనింగ్ హాల్ నిర్వాణ మెనూ పరిసరాల పట్ల అసంతృప్తి చెందారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణపు పనులు త్వరగా పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయో పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. కొన్ని ఇండ్లు రెండవ దశలో ఉన్నాయని , మిగిలిన పనులు వెంటనే పూర్తి చేస్తే డబ్బులు వెంటనే వస్తాయని తెలిపారు. గోపాల్ అనే లబ్ధిదారు ఇంటి స్లాబ్ దశ పనుల పరిశీలించి త్వరగా ఇంటి పనులు మొత్తం పూర్తిచేసి గృహప్రవేశం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. మండలంలో పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను





వేగవంతంగా పూర్తి అయ్యేలా చూడాలని సంబంధిత ఎంపిడిఓ నాగవేణికు తెలిపారు. హౌసింగ్ ఏ.ఈ కోటయ్య ఆలస్యం చేయకుండా బేస్మెంట్ లెవెల్, పిల్లర్ లెవెల్ , స్లాబ్ లెవల్ పూర్తి అయిన వెంటనే ఫోటోలు తీసి అప్లోడ్ చేయాలన్నారు. తదుపరి ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం రాజాపేట తహసిల్దార్ కార్యాలయంలో భూభారతి, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను, రెవెన్యూ అధికారులు ఆన్లైన్ చేసే ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. తహసిల్దార్ ఇంద్రకర్ అనిత ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తును భూభారతిలో నమోదు చేయాలన్నారు. దరఖాస్తులు ఆన్లైన్ చేసేటప్పుడు జాగ్రత్తగా చేయాలన్నారు. రెవెన్యూ తరఫున ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా దరఖాస్తులు పరిష్కరించాలన్నారు. ప్రతి దరఖాస్తుకు నోటీసులు జారీ చేయాలన్నారు. తదుపరి పరిష్కారం అయినటువంటి దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు డిస్పోజ్ చేయాలన్నారు. అనంతరం రాజాపేట మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ రెసిడెన్షియల్ హాస్టల్ ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్ లో వంటశాలను పరిశీలించారు. అపరిశుభ్రంగా గా ఉన్న వంటశాలను రోజు శుభ్రం చేసుకోవాలి అన్నారు. దోమలు, ఈగలు రాకుండా వంట గది చుట్టూ వేస్టేజ్ వేయకుండా దూరంగా బయట వేయాలన్నారు. కిచెన్, డైనింగ్ గదికి ఉన్న కిటికీలకు వెంటనే మెష్ లు ఏర్పాటు చేయాలని పంచాయతీరాజ్ ఏఈ ని ఆదేశించారు. విద్యార్థులకి పెట్టే భోజనం మెనూ ప్రకారం ఉందా లేదా అని పరిశీలించారు. విద్యార్థులకు పెట్టే భోజనం మెనూ ప్రకారం పెట్టాలన్నారు. మెనూ పాటించని వారిపై చర్యలు తప్పవన్నారు. కూరగాయలు సరిగా లేవని వెంటనే కాంట్రాక్టర్ కి చెప్పి మంచివి తీసుకువచ్చేలా చూసుకోవాలని వంట మాస్టర్ కి, కమిటీ సభ్యులకి చెప్పారు. విద్యార్థులతో మాట్లాడుతూ అందరూ కష్టపడి ఇష్టంతో చదువుకోవాలి అని చెప్పారు. ఈ విద్యా సంవత్సరంలో 10 వ, తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన వారికి 200 మంది విద్యార్థులకి సైకిల్స్ పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటినుండి కష్టపడి చదవాలని విద్యార్థులకు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తాసిల్దార్ ఇందిరాకర్ అనిత, ఎంపీడీవో నాగవేణి, ఎంపీ ఓ ఆవుల కిషన్, హౌసింగ్ ఏఈ కోటయ్య, ఆర్ఐ రమేష్ తదితరులు ఉన్నారు.

## రైతులకు అధికారులు మమేకమై ఉండాలి



*ఆలేరు జులై 15 ప్రభాతవార్త*

రైతులకు అధికారులు ఎప్పటికప్పుడు మమేకమై ఉండి సలహాలు సూచనలు ఇవ్వాలని ఏడిఏ పద్మావతి అన్నారు. మంగళవారం పట్టణం వ్యవసాయ కార్యాలయంలో ఏడిఏ పద్మావతి పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆత్మీయ అభినందన వీడ్కోలు సమావేశం ఏవో శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రైతులకు వ్యవసాయం పట్ల ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇస్తూ రైతుల దిగుబడి కొరకు అధికారులు పాటుపడాలన్నారు. ఏడిఏ నుండి డిఏ సీ పదోన్నతి నిజామాబాదులో వెళుతున్న సందర్భంగా పలు మండలాల ఏవోలు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో , ఏఈఓ లు నాగార్జున , శివకుమార్, శాలిని, షాకిర, ఫర్టిలైజర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మజురు విశ్వనాథం, కోశాధికారి పడిగెల రాజేశ్వర్, ఫ్యూచర్ క్రాఫ్ట్ సేల్స్ మాన్ సురేష్, దొంతుల రాజు, ఫర్టిలైజర్ షాపుల యజమానులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## వార్త కథనానికి స్పందించిన అధికారులు

### ....అంగన్వాడీ వార్తపై సత్వర చర్య
### ...టీచర్,ఆయాకు మెమోలు జారీ
### ...సిడిపివో లావణ్యకుమారి



వార్త

13 Jul 2025 - Page 17

అంగన్వాడి కేంద్రంలో నిర్లక్ష్యం

*గట్టుప్పల్,15జూలై,ప్రభాతవార్త:*

తెరటపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులపట్ల



జరుగుతున్న నిర్లక్ష్యంపై ప్రచురితమైన వార్త కథనానికి వెంటనే స్పందించిన సిడిపివో లావణ్యకుమారి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేశారు. తనిఖీలో నిర్వహణ లోపాలు, పిల్లల పట్ల వారి నిర్లక్ష్యం, దురుసుగా ప్రవర్తించడం తదితర పరిస్థితులపై అంగన్వాడీ టీచర్కు, ఆయాకు మెమోలు జారీ చేశారు. ఈ సందర్భంగా సిడిపివో మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులపట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ఎవరినైనా ఉపేక్షించేదిలేదని, ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ప్రమాణాలకు అనుగుణంగా సేవలు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు ఎద్ద సంఖ్యలో పాల్గొని అధికారుల చర్యలకు మద్దతు పలికారు.

# సాగులో సాంకేతికతను వినియోగించుకోవాలి

## జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్

త్రిపురారం. ప్రభాతవార్త:

అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక వినియోగించుకొని సాగులో సమయం డబ్బు ఆదా చేయడంతో పాటు కూలీల కొడతాను నివారించేందుకు నేరుగా వ రి విత్తే విధానం వల్ల రైతులకు వ్యవసాయ పెట్టుబడులు తగ్గుతాయని జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ అన్నారు. మండలంలోని కంప సాగర్ కృషి విజ్ఞాన కేంద్రం, ఆచార్య జయశంకర్ వ్యవసాయ పరిశోధన స్థానం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం డ్రోన్ తో డ్రం షీ డర్ సహాయంతో నేరుగా వరి విత్తే విధానం లో భాగంగా ఐదు ఎకరాలలో ఎకరానికి 6కి లోల చొప్పున విత్తనాలను విత్తినట్లు తెలిపారు. అనంతరం వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ ఎన్.లింగయ్య మాట్లాడుతూ కూలీల కొర తను అధిగమించి సాగు



ఖర్చులు తగ్గించుకోవచ్చు న్నారు. ఈ కార్యక్రమంలో హాలియా వ్యవసాయ సహాయ సంచాలకులు సరిత, వ్యవసాయ అధికారి పార్వతి చౌహాన్, కేవీకే కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ కె. చంద్రశేఖర్, శాస్త్రవేత్తలు సంధ్యారాణి, నళిని,స్వాతి, పాలిటెక్నిక్ విద్యార్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత విమర్శలు మానుకొని పరిపాలనపై దృష్టి పెట్టు

మిర్యాలగూడ. జూలై 15 ప్రభాతవార్త:

రాజ్యాంగబద్ధమైన ముఖ్యమంత్రి పదవిలో ఉంటూ ప్రతిపక్ష నాయకుల పై వ్యక్తిగత విమర్శలు మాని ఉదాతనంగా వ్యవహరించి పరిపాలనపై దృష్టి పెట్టి ప్రజలకు సేవ చేయాలని ఎమ్మెల్సీ మంకెన చిన్న కోటిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి లో జరిగిన అధికారిక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ని వ్యక్తిగతంగా లక్ష ్యం చేసుకుని ఆయనపై అర్థంలేని ఆరోపణలు చేశారన్నారు. ప్రజల ఆదరాభిమానాలు ఉన్న జగదీశ్ రెడ్డి ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉంటూ హుందాతనంగానే ప్రతిపక్ష ఎమ్మెల్యేగా నిర్మాణాత్మకమైన తమ వంతు పాత్ర పోషిస్తున్నారన్నారు. ఒటుకు నోటు కేసులో ముద్దాయిగా ఉన్న ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఇతరులపై ఆరోపణ చేయడం సమంజసం కాదన్నారు. గోదావరి జలాల మళ్లింపు తో తెలంగాణ నీటి కష్టాలు తీర్చాలని లక్ష ్యంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుపై విమర్శలు మానుకోవాలన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా



సమగ్ర అభివృద్ధికి బారా సహాయంలో ఎన్నో కార్యక్రమాలు చేశామని, అదే అభివృద్ధిని కొనసాగించే జిల్లాను సస్యశ్యామలం చేయాలన్నారు. ఆయన వెంట నాయకులు దుర్గంపూడి నారాయణరెడ్డి.మాజీ ఎంపీటీసీలు. సర్పంచులు తదితరులు ఉన్నారు

## పారిశుధ్య నిర్మూలనకు ఇంకుడు గుంతలు

జూలై 15: మిర్యాలగూడ ప్రభాతవార్త:

మండలంలోని అన్ని గ్రామాలలో పారిశుద్ధ్య నిర్మూలన చర్యల్లో భాగంగా విసృత ఇంకుడు గుంతల నిర్మాణం చేపడుతున్నట్లు మిర్యాలగూడ ఎంపిడివో శేషగిరి శర్మ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మురుగు నీరు రోడ్ల వెంట పారడం, పంట పొలాల్లో కలవకుండా కాల్వ చివర (డ్రైన్ ఎండ్ పాయింట్) నిర్మాణ ప్రతిపాదనలు చేసినట్లు పేర్కొన్నారు. ఒక్కో పిట్ రూ. 44.16లక్షల చొప్పున మండ



లంలో 48 పిట్ ల నిర్మాణానికి ప్రతిపాదనలు చేస్తున్నట్లు తెలిపారు. 15వ ఆర్థిక సంఘం గ్రామపంచాయతీ నిధుల ద్వారా రు 92వేలు చెల్లించనునట్లు తెలిపారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామంలో అవసరం ఉన్న చోట గుర్తించి సహాయ ఇంజనీర్ పంచాయతీరాజ్ పర్యవేక్షణలో తవ్వించనున్నారన్నారు. త్వరలో నిర్మాణం పనులు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.

## గ్రామ పంచాయితీ కార్మికుని మృతి పట్ల సంతాపం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 15



మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడు యాలం లింగయ్య గుండెపోటుతో అకాల మరణం చెందారు.సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉశయ్య లింగయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.నివాళులు అర్పించిన వారిలో యాదవ సంఘం అధ్యక్షుడు నల్లబోతు సత్తయ్య, మాజీ సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, పల్లె నరేందర్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి (గడ్డం),మైల యాదయ్య, బొడిగె యాదయ్య,బొడిగె స్వామి, సోమనబోయిన వెంకన్న, మేడబోయిన లింగయ్య,కొండ లింగయ్య,కుక్కల వెంకన్న, బొల్లం బిక్షం,కొండ అనిల్,మైల యాదయ్య, విశ్వనాథుల గణేష్, బింగి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ వేడుక... సీత్లాపండగ

మిర్యాలగూడ. జులై 15 ప్రభాతవార్త



కొండలు, గుట్టల మధ్య ప్రకృతితో సహజీవనం చేస్తూ... . అడవి బాటలో అక్షరాలను దిద్దుతున్న నేటి గిరిజన యువత సైతం ... పంటల అధిక దిగుబడి వచ్చి తండాల పల్లెల ప్రజలు ఆనందంతో ఉండాలన్న సదుద్దేశంతో చేపట్టే గిరిజన సాంప్రదాయ వేడుక సీత్లాపండగ అని తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు కుర్ర కృష్ణకాంత్ నాయక్ అన్నారు. మంగళవారం అడవిదేవులపల్లి మండలం బంగారి కుంట తండాలో గిరిజనుల సాంప్రదాయ వేషధారణలో వందలాదిమంది చేరుకొని సీత్లాపండగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గిరిజనులు, ఇతర వర్గాల ప్రజలు తమ సాంప్రదాయాలను కొనసాగిస్తూ మన పండగలను రక్షి ంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుర్ర శీను. మాజీ ఎంపిటిసి కుర్ర క్రాంతి. గ్రామ పెద్దలు స్వామి. సీను. రవి. రాజు.మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఇంచార్జి ఎంపిడిఓ గా సంగీత

మాడుగులపల్లి, జులై 15ప్రభాత వార్త

మాడుగులపల్లి ఎంపిడిఓ గా విధులు నిర్వహిస్తున్న తిరుమల స్వామి బదిలీ పై వికారాబాద్ జిల్లా కు వెళ్లగా, ఆయన స్థానం లో,తిరిగి నూతన ఎంపిడిఓ వచ్చే వరకు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిఓ గా విధులు నిర్వహిస్తున్న టీ సంగీత కు ఇంచార్జి గా బాధ్యతలు ఇచ్చినట్లు ఆమె ప్రకటన లో తెలిపారు.ఈ సందర్భంగా బదిలీపై వెళుతున్న ఎం పి డి ఓ కార్యాలయ సిబ్బంది ఆయన తో తమకున్న అను బంధాన్ని గుర్తు చేసుకున్నట్లు తెలిపారు.

# మిర్యాలగూడ వార్త

## ట్రాన్స్‌పోర్ట్ అడ్డుకోవాలని ఎం వీ ఐ కి వినతి

మిర్యాలగూడ. జులై 15 ప్రభాతవార్త



ఓలా, ఉబెర్, రాపిడో కార్పొరేట్ సంస్థలు నిబంధనలకు విరుద్ధంగా టూ వీలర్ పై పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ చేయడాన్ని ఉపసంహరించు కోవాలని ఆటో యూనియన్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు మంగళవారం మిర్యాలగూడ ఎం వీ ఐ కి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ఎమర్జెన్సీ పర్పస్ లో ఫుడ్ డెలివరీ లేదా మెడిసిన్ డెలివరీ కి మాత్రమే ఉపయోగించాల్సిన టూ వీలర్ వెహికల్స్ పై పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ చేయడం సరైంది కాదన్నారు. ఎం వి యాక్ట్ సెక్షన్ 192 ఏ 66 ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీ ఆర్ టీ యూ ఆటో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ నాజర్ అలీ మీర్జా. బి ఆర్ టి యు ఆటో యూనియన్ నల్గొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండలు. మిర్యాలగూడ బస్ స్టాండ్ ఆటో అడ్డా ఇన్చార్జి మొహమ్మద్ యూసుఫ్.కిరణ్.షేక్ సయ్యద్. ప్రశాంత్ ఖాదర్.నాగరాజు వెంకన్న కుమార్ తదితర ఆటో డ్రైవర్లు ఓనర్లు అందరూ పాల్గొన్నారు

## "స్థానికం"లో గెలుపుకు కృషి చేయాలి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 15



తెలంగాణ ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామ పంచాయితీలలో కూడా కాషాయ జెండా రెపరెపలాడేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు ఆ పార్టీ నాయకులకు , కార్యకర్తలకు సూచించారు.నార్కట్‌పల్లి పట్టణ కేంద్రానికి చెందిన ఆర్య వైశ్య నాయకులు బండారు రవీందర్ ఆయన సమక్షంలో పార్టీలోకి చేరగా రామచంద్ర రావే బండారు రవీందర్‌ను పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూస్తున్న యువత నిజమైన అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని నమ్ముతూ పార్టీలోకి వస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు.ప్రతి గ్రామంలో కూడా మోదీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించి ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేయాలని అన్నారు.ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు పార్టీ కోసం, పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. పజ్జూరి వెంకట రెడ్డి,మండల అధ్యక్షులు శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి బిల్లకంటి శ్రీకాంత్,అక్కెనపల్లి సత్తయ్య , సీనియర్ పార్టీ నాయకులు పాల్వాయి భాస్కర రావు, యువ నాయకులు పాలకూరి రమేష్ పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో గణపతి హోమం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 15

సకల విఘ్నాలను తొలగించి విజయాలను కలిగించే విఘ్ననాయకుడు వినాయకునికి అత్యంత ప్రీతికరమైన సంకట చతుర్థి సందర్భంగా నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని బస్టాండ్ వెనుక గల శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం ఆలయంలో నెలకొల్పబడి ఉన్న గణపతి విగ్రహానికి ప్రదోషా కాలములో పంచామృతాలతో అభిషేకం, అనంతరం గణపతి హోమం కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్ గౌడ్ మంగమ్మ దంపతులు, ఆలయ అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ కళ్యాణి దంపతులు, కడారి జయసుధ, గంధం భాస్కర్ వాణి దంపతులు తదితర భక్తులు పాల్గొని స్వామి వారిని అర్చించి మొక్కులు తీర్చుకున్నారు.

# కార్మిక చట్టాలు సమర్ధవంతంగా అమలు చేయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 15 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమలు, సంస్థలు, ఇతర అసంఘటితరంగంలో పని చేస్తున్న కార్మికులందరికీ సంక్షేమ భద్రత చట్టాలు అమలు చేయాలని టిఎన్‌టియసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి అన్నారు. మంగళవారం పట్టణంలోని పలు కార్మికులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ పరిశ్రమలలో ప్రమాదాలకు గురై కార్మికులు మరణిస్తే అందించాల్సిన నష్టపరిహారం కార్మిక కుటుంబాలకు అందడం లేదని ఆవేదన వ్యక్తం



చేశారు. రంగారెడ్డి జిల్లా సంగారెడ్డి ప్రాంతంలో సిగాచి పరిశ్రమలో చనిపోయిన బాధిత కుటుంబాలకు ఫ్యాక్టరీల చట్టం 1947 ప్రకారం రూ.కోటి ప్రమాద బాధి. తులకు రూ.50 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పరిశ్రమలలో పని చేసే కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించే చర్యలు చేపట్టాలని డివిజన్‌లో ఉన్న సిమెంట్ ఫ్యాక్టరీలలో భద్రతా ప్రమాణాలు పాటించాలని కోరారు. రాష్ట్రంలో కల్తీ కల్లు సరఫరా, అమ్మకాలు జరుగుతున్నా అధికారులు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో కార్మిక నాయకులు గుండెబోయిన వెంకన్న, రామయ్య, ప్రకాశ్, ఆజాద్, ప్రభాకర్, ప్రసాద్, సతీష్, వెంకటేశ్వర్లు తదిత రులు పాల్గొన్నారు.

## కంపోస్ట్ తయారీపై విద్యార్థులకు అవగాహ న



*నేరేడుచర్ల జూలై 15 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాలిటీలో100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 44వ రోజు మంగళవారం స్థానిక అభ్యాస్ స్కూల్లో విద్యార్థినీ విద్యార్థులకు తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విధానము కంపోస్ట్ ఎరువు తయారి పై అవగాహన కల్పించారు, 11వ వార్డులోని చర్చి రోడ్ ఏరియా యందు డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రై డే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకుఅవగాహనకల్పించారు, మురుగు కాల్వలు పూడికలు తీయించారు ,పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు విధి వ్యాపారులు సిఐజి గ్రూపుల ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు సర్వేనిర్వహించారు, నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను గుర్తించి పట్టణ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాల యజమానుల చే ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టారు మురుగు కాల్వల వెంట గడ్డి పెరుగకుండా గడ్డి మందు దోమలు పెరుగకుండా దోమల మందు స్ప్రే చేయించారు ,మున్సిపాలిటీ పరిధిలోని పబ్లిక్ టాయిలెట్లను పరిశీలించిసమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది మెప్మాఆర్ పీలు ప్రజా ప్రతినిధులు సమభవన సభ్యులు వార్డు ప్రజలు పాల్గొన్నారు

## ఆంజనేయ స్వామికి పంచామృత అభిషేకం

*ముహుజూర్ నగర్ రూరల్, జూలై 15 ,ప్రభాతవార్త*



మ్తండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఆది వరాహ లక్ష్మీ మ్రనృసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో మంగళవారం క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామికి పంచామృత అభిషేకము ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అర్చకులచే ఉదయం 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమం జరిపారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, గింజల నరేందర్ రెడ్డి ,వాసంతి దంపతులు, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్, వేముల నరసింహారావు, కోలా కృష్ణ ప్రసాద్, పెనుబేల్లి హనుమంతరావు, మేరిగా కవిత, ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష ్మణ రావు, ఆలయ అర్చకులు ముదుంబై హరీష్ కుమారా చార్యులు, శ్రీనివాసచార్యులు ,నాగమణి, కావ్య, లక్షి ్మ, ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేడు దాచారంలో ఉచిత పశు వైద్య శిబిరం

*నేరేడుచర్ల జూలై 15 ప్రభాతవార్త*

నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని దాచారం గ్రామంలో ఈనెల 16న బుధవారం ఉదయం 6 గంటలకు ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి సన్నీ మంగళవారం తెలిపారు, దాచారం పరిసర ప్రాంత రైతులు, పశు పోషకులు సకాలంలో పాల్గొని పశువులకు చికిత్సలు చేయించుకుని ఉచిత పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## లింగగిరి మేజర్ కాలువ పనులలో నాణ్యతా ప్రమాణాలు లేవు

*హుజూర్ నగర్ టౌన్, జూలై 15 , ప్రభాత వార్త:*



లింగగిరి మేజర్ కాలవ లైనింగ్ పనులు నాణ్యత ప్రమాణాలు లేకుండా అభివృద్ధి పనులు చేస్తున్నారని సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి ఆరోపించారు. మంగళవారం పట్టణ పరిధిలో ఎన్ఎస్పి క్యాంప్ ఏరియా వద్ద లింగగిరి మేజర్ కాలవ లైనింగ్ పనులను సిపిఎం పార్టీ నాయకులు పరిశీలించారు. లింగగిరి మేజర్ కాలువ కింద వందలాది ఎకరాలు రైతులు సాగు చేసుకుంటున్నారని లైనింగు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు లేకపోవడం అలాగే క్యూరింగ్ సరిగా చేయకపోవడంతో లైనింగ్ తిరిగి పూర్తిగా దెబ్బతిని చివరి పొలాల వరకు నీరందక పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందన్నారు. పరులు చేసిన మూడు రోజులకే కాల్వ లైనింగ్ మొత్తం నెర్రెలు, పగుళ్ల కనిపిస్తున్నాయన్నారు. కాంట్రాక్టర్లు అవినీతికి పాల్పడుతూ నిర్మాణం చేస్తున్న సంబంధిత ఎన్ఎస్పి అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అభివృద్ధి పనులలో అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడిందని పేర్కొన్నారు. కాలువ అభివృద్ధి పనులు మొత్తం నాణ్యమైన ఇసుక , కంకర, సిమెంట్ సమపాళ్లలో వేసి నాణ్యతతో కాల్వ పనులు జరిగేలా అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలన్నారు. పార్టీ మండల కార్యదర్శి పోసనబో యిన హుస్సేన్, పాశం వెంకటనారాయణ, పాశం వీరబాబు, రేపాకుల మురళీ తురక వీరయ్య, పట్టణ కమిటీ సభ్యు లు శీలం. వెంకన్న ఇందిరాల త్రివేణి, గణపవరపు శ్రీను, నకి నబోయిన శంకర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## నిబంధనలకు లోబడి కార్మికులు పని చేయాలి



*హుజూర్ నగర్ టౌన్, జూలై 15, ప్రభాతవార్త :*

బిల్డింగ్ వర్కర్స్ కార్మికులు అందరూ సం ఘాల, యూనియన్ల నిబంధనలకు లోబడి పనిచే యాలని ఐక్య భవన నిర్మాణ కార్మిక సంఘాల నాయకులు అన్నారు. మంగళవారం భవన నిర్మా ణ కార్మికుల సమావేశం నిర్వ హించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమ య్య గౌడ్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి ప్రసాద్, స్వతంత్ర భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు షేక్ సైదా లు మాట్లాడుతూ కార్మి కులు తప్పనిసరిగా తెలంగాణ భవన ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో పేర్లు తప్పని సరిగా నమోదు చేసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ సంఘం సభ్యత్వం పొందాలని, సంఘం నిర్ణయించిన రేట్లకు మాత్రమే పనిచేయాలని, ఉపాధి కల్పించే గృహ నిర్మాణ యజమానులకు ఇబ్బందులు కలిగించకుండా ఒప్పందం ప్రకారం పనులు పూర్తి చేయాలని కోరారు. కార్మికుల హక్కుల సాధనకై పోరాటంలో భాగంగా బందులకు అలాగే ప్రతి నెల ఒకటిన సర్వసభ్య సమావే శ పని బంద్ కు కార్మికులు అంద రూ సహకరించాలన్నారు. అత్య వసర గృహ నిర్మాణ పనులు చేయాల్సివస్తే సంఘం అనుమ తి తప్పనిసరిగా పొందాలన్నారు ఈ సమావేశంలో సిఐటియు, ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణం కార్మిక సంఘం నాయ కులు బంక శ్రీనివాసరెడ్డి, కొమర రాజు, దాసరి వినాయక రావు, బండి భాస్కర్, కంచుపాటి రాం బాబు, కందు ల బిక్షం, పల్లపు రామకృష్ణ ఏసు పాదం ఐతగాని నరసింహారావు, చల్లా జయకృష్ణ నకిరేకంటి అంజయ్య, మన్నెం సైదులు ఉపతల వెంకన్న, ముల కలపల్లి పద్మ, షేక్ నాగుల్ మీరా, హుస్సే న్, అక్బర్, కర్నె నాగ య్య తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

## ఘనంగా శ్రీహనుమా చాలీసా పారాయణములు



*మేళ్లచెరువు జూలై 15 ప్రభాతవార్త*

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో మంగళవారం సందర్భంగా శ్రీహ నుమా చాలీసా పారాయణములు, అభిషేకములు, సహస్రనామ అర్చనలు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజా కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో శెట్టి రాజకుమార్, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమా చార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవా చార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజివెంకటనారాయణ, వామదేవశివాచార్య, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 15 ప్రభాతవార్త*

సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను మంగళవారం పట్టణంలో పలువురు లబ్దిదారులకు అందజేశారు. పట్టణంలోని 1వవార్డు దద్దనాల చెరు వు కాలనీకి చెందిన ఉప్పతల స్వప్నకు రూ.55 వేల చెక్కును, అలాగే పట్టణంలోని 11వ వార్డుకు చెందిన చెడపంగు ఏసుపాదంకు రూ.22,500ల చె క్కును అలాగే వల్లపుదాసు రాజేష్‌కు రూ.60వేల చెక్కులను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు, ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కా ర్యదర్శి యరగాని నాగన్నగౌడ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్, కార్పోరేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్న నిరుపేదలకు సిఎం సహాయనిధి నుండి ఆర్థిక చేయూత కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు కోడి ఉపేందర్ యాదవ్, కోలపూడి యోహాన్, ఎడవెల్లి వీరబాబు, కస్తాల సైదులు, అనిల్, ముస్తాఫా, కస్తాల దిల్, ఉద్దండు, గణేష్, కందుకూరి రాము, రెడపంగు రాము, మేళ్లచె రువు ముక్కంటి తదితరులున్నారు.

## ఆంజనీసుతుడికి పంచామృతాలతో అభిషేకాలు

*నేరేడుచర్ల జూలై 15 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లోని తహసిల్దార్ కార్యాలయం సమీపంలో ని శ్రీ కోదండ రామాలయంలో కొలువైన ఆంజనేయ స్వామికి మంగళవారం పంచామృతాలతో అభిషేకాలు చేశారు, ఆలయ పూజారి బృందావనం తేజ ఆధ్వర్యంలో ఆవు పాలు ఆవు పెరుగు తేనే పన్నీరు పండ్ల రసాలు గంధం పంచదార తదితరాలతో వేదమంత్రాలతో సాంప్రదాసిద్ధంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక అభిషేకాలు చేసి ప్రత్యేక వస్త్రాలతో పూలమాలలతో అలంకరణ చేశారు, ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ శ్రీ కోదండ రామాలయంలో ప్రతి మంగళవారం ఉదయం 7 గంటల నుండి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు భక్తులు పాల్గొని కోదండ రాముడి ఆంజనేయస్వామి కృపకు పాత్రులు కాగలరని కోరారు, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# వరుణుడి కరుణ కోసం మహిళల బతుకమ్మ ఆట

**పత్తి మొలకలు మాడవట్టే**

**నారుమడులు ఎండవట్టే ఉయ్యాలో..**

రాజాపేట జూలై 15 ప్రభాతవార్త





"పరమేషా గంగవిడము" అని వేడుకుంటూ, పత్తి మొలకలు మాడవట్టే .. నారుమడులు ఎండవట్టే ఉయ్యాలో అంటూ వర్షాలు పడాలని రాజాపేట పెరిక వాడలో గంగపుత్ర, పెరిక మహిళలు బతుకమ్మ ఆట ఆడారు. బిందెలలో నీళ్లు నింపి, వేప కొమ్మలు,పువ్వులు పెట్టి దేవుడిని వానలు పడాలని ప్రార్థించారు. వర్షాలు లేక భూగర్భ జలాలు అడుగంటాయని, బోర్లు వట్టిపోతున్నాయని రైతులు వ్యవసాయ రంగం మీద ఆధారపడిన వాళ్లు కరువుతో అల్లాడే ప్రమాదం వచ్చిందని మహిళలు బతుకమ్మ ఆటతో ప్రార్థించి వానలు కురవాలని వేడుకున్నారు. పెట్టుబడి పెట్టి పత్తి సాగు చేస్తే మొలకెత్తిన మొలకలకు ఊపిరి పోసే వర్షాలు లేక మాడిపోతున్నాయని, నారుమడులను నీరు లేక ఎండిపోతున్నాయని ఆవేదన పాట రూపంలో వెలిబుచ్చారు. మొదట్లో రుతుపవనాలు చురుకుగా వచ్చినట్లే వచ్చి ఆ తర్వాత వెనక్కి పోవడం కరువు కరాల నృత్యం చేస్తుండడం రైతుకు ఆగమ్య గోచరం భవిష్యత్తు అయినదని మహిళలు ఆవేదన చెందారు. దేవుడిని ప్రార్థించడం తప్ప మరొక దారి లేదని తమకు ఆ దేవుడే దిక్కు అని అందుకే ఒక దేవుడినే వర్షాల కోసం పాటల రూపంలో కోరుతున్నామని మహిళలు అన్నారు. ఆషాఢం నుండి ఆశ్వీయుజం వరకు, మహిళలు ఈ ఆటలను ఆడుతూ గౌరమ్మ (గౌరీ దేవి)ని స్తుతిస్తే వర్షాలు బాగా పడి పంటలు సమృద్ధి, సంతోషం కలుగుతుందని మహిళల నమ్మకం. అనంతరం నెత్తిన నీటి బిందెలను పెట్టుకొని సమీప గ్రామదేవతకు జలాభిషేకం చేసి వర్షాలు పడాలని కోరికలు కోరారు.

## ఆలేరు రైల్వే స్టేషన్ లో ఆకస్మిక తనిఖీలు..

**గంజాయి, డ్రగ్స్ పట్టుకునేందుకు సివిల్, ఎక్సైజ్ పోలీసుల జాయింట్ ఆపరేషన్**



ఆలేరు జులై 15 ప్రభాతవార్త

ఆలేరు రైల్వేస్టేషన్ లో రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు డ్రగ్స్,గంజాయిపై మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఆలేరు పోలీసులు,ఎక్సైజ్ పోలీసులు బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలేరు సిఐ కొండలరావు,ఎక్సైజ్ సిఐ దీపిక లు మాట్లాడుతూ. ఆలేరు రైల్వే స్టేషన్లో డ్రగ్స్, గంజాయి పై పోలీసులు కొన్ని బృందాలుగా ఏర్పడి వరంగల్ నుండి సికింద్రాబాద్ వెళ్ళే రైళ్లు ఆలేరు రైల్వే స్టేషన్లో ఆగిన ఈస్ట్ కోస్ట్, వరంగల్ ప్యాసింజర్ రైళ్లలో తనిఖీలు నిర్వహించామని ఈ తనిఖీల్లో ఎటువంటి డ్రగ్స్,గంజాయి లభించలేదని తెలిపారు. ఈ మధ్యకాలంలో యువత డ్రగ్స్,గంజాయిలకు బానిసలతున్నారని మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా యువత చదువులపై దృష్టి సారించాలని కోరారు. ఇలా ఆకస్మిక తనిఖీలు చేయడం ద్వారా రైళ్లలో డ్రగ్స్ గంజాయి సప్లై చేసేవారు భయంతో సప్లై చేయడం మానేస్తారని అన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానంగా కనిపిస్తే పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని కోరారు. ఈ తనిఖీలలో ఎస్ ఐ వినయ్, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, చంద్రశేఖర్, మహేష్, ,సిబ్బంది,ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కృష్ణ....కృష్ణా...త్రాగునీటి కటకట

**నిద్రమత్తులో వాటర్ గ్రిడ్ అధికారులు**

**దాహార్తికోసం తల్లడిల్లుతున్న మర్రిగూడ మండల ప్రజలు**

**ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఆదేశాలు బేఖాతరు చేస్తున్న అధికారులు**

మర్రిగూడ,15జూలై,ప్రభాతవార్త:

మర్రిగూడ మండల ప్రజలు తాగునీటికోసం గత 15రోజులగా దిక్కుతోచని స్థితిలో మహిళలు,వృద్ధులు తల్లడిల్లుతున్నారు.లింగోటం పంప్‌హౌస్‌వద్ద సాంకేతిక లోపాలు ఉన్నాయంటూ ఆర్‌డబ్ల్యూఎస్,వాటర్ గ్రిడ్ అధికారులు నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరిస్తున్నారు. గత 15రోజుల్లో వారంరోజులు కృష్ణవాటర్ సరఫరా నిలిపివేయగా,రెండు మూడు రోజులు మాత్రం వరుసగా వచ్చాయి.ఆ తర్వాత హఠాత్‌పరిమాణాల కారణంగా మూడు నాలుగు రోజులు వరుసగా నీటిసరఫరాను నిలిపివేశారు.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంపుఆఫీస్‌లో మాత్రం కృష్ణవాటర్ సరఫరాలో ఎలాంటి అవకతవకలకు పాల్పడనివ్వకుండా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యేముందు అధికారులు మోకరిల్లడం గమనార్హం.త్రాగునీరు అందించడంలో లింగోటం పంప్‌హౌస్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని మండలప్రజలు ఆగ్రహావ్యక్తం చేస్తున్నారు.వారం రోజులు, మూడురోజులు నీటి సరఫరాను బంద్ చేయడంతో ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలు గ్రామంలో తీసుకోవడంలేదని,తక్షణం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని పలు గ్రామాల ప్రజలు సంబంధిత అధికారులను హెచ్చరిస్తున్నారు.

## జాలలో మేమున్నాం ఫౌండేషన్ సాయం

రాజాపేట జూలై 15 ప్రభాతవార్త

రాజాపేట మండలం జాల గ్రామానికి చెందిన మేమున్నాం ఫౌండేషన్ సభ్యులు మంగళవారం మృతిచెందిన ఎండి ఇస్మాయిల్ కుటుంబాన్ని పరామర్శించి 6000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. భరోసా కల్పించారు.

## మూడవ మహాసభను జయప్రదం చేయాలి



..ఆలేరు జులై 15 ప్రభాతవార్త

గొర్రెల, మేకల పెంపకదారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి మద్ద పురం రాజు పిలుపునిచ్చారు. మంగళవారం ఆలేరు రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈ నెల 22,23, రాయగిరిలో లింగ బసవయ్య గార్డెన్ లో మహాసభకు రాష్ట్ర అధ్యక్షులు కిల్లె గోపాల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడత రవీందర్, ఉమ్మడి నల్లగొండ జిల్లా డైరెక్టర్ కల్లూరి మల్లేశం, జిల్లా గౌరవ అధ్యక్షులు బందారు నరసింహ, జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ, ముఖ్య అతిథులుగా హాజరవుతారని, గొర్ల కాపర సహకార సంఘం అధ్యక్షులు కార్యదర్శులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిక్క గణేష్, జెన్నే సిద్ధులు, బొద్దు మహేష్,గ్యార భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్లను అందజేసిన తహసిల్దార్



తుర్కపల్లి, జూలై 15 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో 12 మంది లబ్ధిదారులకు గ్రామపంచాయతీ ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల ప్రెస్టింగులను మంగళవారం తహసిల్దార్ దేశ నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హుల అందరికీ విడుదలవారీగా ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు బొత్త రాములు, షాగా బాలరాజు, జూపల్లి తిరుపతి, ఆలేటి జ్యోతి శ్రీశైలం ,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి నవీన్, లబ్ధిదారులు ,గ్రామస్తులు పాల్గొన్నారు

## యాదగిరి గుట్ట వార్త



## ఎంఎస్ఎంఈలు ర్యాంప్ ద్వారా అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

రాజాపేట, జూలై 15 ప్రభాతవార్త



రాజాపేట లో డీట్ గురించి అవగాహన పోస్టర్ మంగళవారం విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి తీసుకువచ్చిన రాంప్ ప్రాజెక్ట్ గురించి రాజపేట పంచాయతీ కార్యదర్శులకు మండల అధికారులకు, ఎంపిడిఓ నాగవేణి, ఎంపిఓ కిషన్ ల అధ్యక్షతన అవగాహన సదస్సు జిల్లా ఈడీసీ మేనేజర్ కుమ్మరికుంట్ల రంజిత్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త పరిశ్రమలకు, ఉన్న అవకాశాలను ,ప్రభుత్వ పథకాలను ,తెలుసుకుని సద్వినియోగం చేసుకుని ప్రతి ఒకరు మహిళలు నిరుద్యోగులు పారిశ్రామిక వేత్తలుగా తయారు అవ్వాలని,కేంద్ర ప్రభుత్వ పథకాలపై త్వరలో అవగాహన సదస్సులు ప్రతి మండలంలో నిర్వహిస్తామని తెలియజేశారు .అదే విధంగా తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగుల కొరకు ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన డీట్ పోర్టల్ యొక్క పోస్టర్ ను ఎంపిడిఓ ఎంపీఓ లు ఆవిష్కరించారు. గ్రామాలలో ఉన్న నిరుద్యోగులు ప్రతి ఒక్కరు డీట్ లో నమోదు చేసుకొని ఉద్యోగ అవకాశాలను పొందుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో , మండల అధికారులు , , ఈడీసీ అసిస్టెంట్ మేనేజర్ మహేష్ రాజపేట మండల అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పెద్దకందుకూరులో మహేందర్ రెడ్డి పరామర్శ



యాదగిరిగుట్ట, జూలై 15 ప్రభాతవార్త

యాదగిరిగుట్ట మండలం, పెద్దకందుకూరు గ్రామంలో మంగళవారం పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ డిసిసిబి ఛైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ ఛైర్మన్ ..గొంగిడి మహేందర్ రెడ్డి ఆర్థిక సాయం చేశారు. ఇటీవల మృతి చెందిన తుడుం శ్రీను, జుట్టు రాములు ల కుటుంబాలని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు,దర్శనం రమేష్ చెయ్యి ప్రమాదవశాత్తు మెషిన్ లో పడి గాయపడగా అతన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు,గుండ్లపల్లి శంకర్ తాడిచెట్టు పైనుండి పడి గాయపడగా ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారుఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు వెంట ఉన్నారు

## క్షేత్రపాలక ఆంజనేయ స్వామికి విశేష పూజలు

యాదగిరిగుట్ట, జూలై 15 ప్రభాతవార్త

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి సన్నిధిలో మంగళవారం క్షేత్ర పాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విష్ణు పుష్కరిణి ఆవరణలో గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం మన్యు సూక్త పారాయణముతో అభిషేకం నిర్వహించారు. సింధూరంతో అలంకరించిన స్వామివారికి వివిధ రకాల సుగంధం వెదజల్లే ద్రవ్యాల పూలమాలలతో అలంకరించి నాగవల్లి దలార్చన నిర్వహించారు.ఆకు పూజలో భక్తులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు శ్రీ లక్ష్మీ నరసింహస్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ స్వామి వారి ఆలయానికి వివిధ కైంకర్యాల ద్వారా ఆదాయం 12, 96,792 రూపాయలు వచ్చినట్లు ఆలయ అధికారులు చెప్పారు.

# సి ఎం.రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేసిన కాంగ్రెస్ శ్రేణులకు కృతజ్ఞతలు

## ఎమ్మెల్యే మందుల సామేలు

తిరుమలగిరి జూలై 15 ప్రభాతవార్త:

తిరుమలగిరిలో 14న నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి సభను గొప్పగా విజయవంతం చేసిన అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ శ్రేణులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మంగళవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని తన కాపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సభకు మహిళలు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేశారని సభను చూసి బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడ్డగూడూరు నాగారం మండలాల ప్రభుత్వ కార్యాలయాల మంజూరు చేశారని చెప్పారు. పెండింగ్ లో వదిలేసిన చెక్కుడ్యాము లను బిక్కిరి వాగుల పైన పూర్తి చేయించానని చెప్పారు. 2001నుండి 2014 వరకు టిఆర్ఎస్ పార్టీలో కార్యకర్తగా నాయకునిగా కొనసాగాలని నాకు ద్రోహం చేసి నందుకు కాంగ్రెస్ పార్టీ గుర్తించి టికెట్ ఇస్తే ఈ ప్రాంత ప్రజలు 52 వేల పై చిలుకు తో గెలిపించాలని చెప్పారు. కాళేశ్వరం కుంగి పోయి నీళ్ల వదిలితే ప్రమాదం జరిగే పరిస్థితి ఉన్నదని నిపుణుల కమిటీ నివేదిక ఇచ్చిన అది టిఆర్ఎస్ పార్టీకి అర్థం కాదని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలోనే ఇల్లు తప్ప పదేళ్ల బిఆర్ఎస్ పాలన ఎక్కడ ఇండ్లు రాలేదని చెప్పారు. ప్రజా పాలన ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్లకు ఉచితంగా కరెంటు,సన్న బియ్యం,



500 రూపాయలకే గ్యాస్, అందిస్తుందన్నారు. ప్రజలు అభిమానంతో రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయడానికి పెద్ద సంఖ్యలు తరలివచ్చారని చెప్పారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీళ్ళు అందించడానికి ముఖ్యమంత్రి చేత హామీ చేయించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రోడ్ల మంజూరుకు హామీ ఇచ్చిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి సభకు వచ్చిన మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీ లకు, కాంగ్రెస్ నాయకులకు, ప్రజల అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వై. నరేష్, మూల అశోక్ రెడ్డి, కందుకూరి లక్ష్మయ్య, చాగంటి రాములు,జో, దానయ్య, అబ్బాస్, నాయిని కృష్ణ, సతీష్, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# జగదీష్ రెడ్డి పై సీఎం చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం



తిరుమలగిరి జూలై 15 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలంలో రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభోత్సవం కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి జగదీశ్వర్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గంలో 10 సంవత్సరాల బిఆర్ఎస్ అభివృద్ధి, 20 నెలల కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలంటే సవాల్ విసిరారు. నిన్న జరిగిన సభకు సీఎం రేవంత్ రెడ్డి వస్తున్నారని నియోజకవర్గానికి నిధుల వర్షం కురిపిస్తారని స్థానిక ప్రజలు ఎంతో ఆశతో ఎదురుచూస్తే తుంగతుర్తి నియోజకవర్గానికి మొండిచెయ్యి చూపించాడని ఆరోపించారు. సీఎం ప్రసంగంలో పసలేదని పూర్తిగా కెసిఆర్,జగదీశ్వర్ రెడ్డిని విమర్శించడమే లక్ష్యంగా ప్రసంగించారని ఆరోపించారు. గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఆరు సంవత్సరాలు కాళేశ్వరం నీళ్లతో నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు నీళ్ల ఇచ్చిన ఘనత జగదీష్ రెడ్డి,గాదరి కిషోర్ లతోనే సాధ్యమైందని అన్నారు. రైతులకు ఉచిత స్వచ్ఛమైన కరెంటు, రైతుబంధు ఇలాంటి పథకాలు ఇచ్చి రైతును రాజుగా చేశారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా రైతులు తీవ్ర ఇబ్బందులతో గురవుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు కష్టాలు మొదలయ్యాయని, కాంగ్రెస్ ను నమ్మి ఓటేస్తే రైతులను కాటేసిందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నందున రేషన్ కార్డులు, సన్న బియ్యం, రైతు భరోసా ఇస్తున్నారని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం లో అభివృద్ధి ఎక్కడ జరిగిందో చెప్పాలని, అభివృద్ధిపై శ్వేతా పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ అవసరాలకు ఇసుకను తరలిస్తే గత ఎమ్మెల్యే అక్క దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుకను అమ్ముకుంటున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో దళిత బంధం మూడు లక్షల రూపాయలు లబ్ధిదారుల అకౌంట్లో ఉన్న డబ్బులను రిలీజ్ చేయాలని జీవో జారీ చేసిన స్థానిక ఎమ్మెల్యే వాటిని ఆపి దళితులను మభ్యపెడుతున్నారని ఆరోపించారుఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని నియోజకవర్గం లలో జగదీష్ రెడ్డి ఒక్కడే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు అందర్నీ ఓడించగల సత్తా ఉన్న నాయకుడని అన్నారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు ఎవరైనా తుంగతుర్తి అభివృద్ధిపై చర్చకు రావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుగంధర్ రావు, రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ రజాక్, మండల పార్టీ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, సీతయ్య,శోభన్ బాబు, సతీష్,బాబు తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి ప్రాంతా రైతాంగానికి నీరు వెంటనే విడుదల చేయాలి

తుంగతుర్తి. జూలై 15. (ప్రభాతవార్తప్రెస్)

కాలువల ద్వారా నీటిని విడుదల చేసి తుంగతుర్తి ప్రాంత రైతులను ఆదుకోవాలని సిపిఎం పార్టీ రాష్ట్ర సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు ప్రభుత్వాన్ని కోరారు మంగళవారం నియోజకవర్గ కేంద్రంలోని వీఎన్ భవనంలో జరిగిన సిపిఎం పార్టీ మండల కార్యదర్శుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రైతులు నార్లు పోసుకొని నాటు పెట్టడం కోసం సిద్ధంగా ఉన్న సమయంలో వర్షాలు రాక ఇబ్బందులు పడుతున్న సమయంలో ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీరును విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు వర్షాలు లేక ఇబ్బందులు పడుతున్న రైతులు నార్లు పోసుకున్నప్పటికీ నాటు పెట్టడం కోసం నీరు లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున రాష్ట్ర ప్రభుత్వం గోదావరి జలాలను తుంగతుర్తి ప్రాంతానికి ఎస్సారెస్పీ కాలువ ద్వారా అందించి రైతులను ఆదుకోవాలని అన్నారు వర్షాలు రాకపోవడంతో రైతులు తీవ్ర నిరాశతో ఉన్నందున ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని ఈ ప్రాంతంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టాలని కోరారు ఎరువులను సకాలంలో అందించాలని కోరారు అసంపూర్తిగా ఉన్న ఎస్సారెస్పీ కాలువలను మరమ్మత్తుచేపించి చివరి వరకు నీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు రైతులు ముందు ఉన్నవారు తమ పొలాలకు నీరు అందాలని కాలువలకు గండ్లు పెడుతున్నారని అధికారులు జోక్యం చేసుకొని చివరి వరకు నీరు అందించేంతవరకు శ్రద్ధ చూపాలని వారు కోరారు కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శులు బుర్ర శ్రీనివాసు కందాల శంకర్ రెడ్డి గుమ్మడవెల్లి ఉప్పలయ్య దేవరకొండ యాదగిరి జిల్లా కమిటీ సభ్యుడు పులుసు సత్యం పాల్గొన్నారు




# సూర్యాపేట




## ఫీజు రియంబర్స్ వెంటనే చెల్లించాలి

సూర్యాపేట జూలై 15 ప్రభాతవార్త:



కొంతకాలంగా పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ ను వెంటనే చెల్లించాలని తెలంగాణ విద్యార్థి జనసమితి జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని వినయ్ గౌడ్ కోరారు. ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ స్కాలర్షిప్ ఇవ్వాలని కోరుతూ విద్యార్థి జనసమితి ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సంవత్సరాల తరబడి ఫీజు రియంబర్స్మెంట్ రాకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తూ పరీక్షలు రాని అంటూ బెదిరిస్తున్నారని విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు. అభివృద్ధికై ఎన్నో పథకాలు చేపడుతున్న ముఖ్యమంత్రి గారు ఫీజు రియంబర్స్మెంట్ మీద దృష్టి సారించాలని కోరారు ఈ కార్యక్రమంలో . పొలగాని వేణు గౌడ్, మహేష్ , నవీన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు కుటుంబానికి ఆర్థిక చేయూత.

సూర్యాపేట జూలై 15 ప్రభాతవార్త:



జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పని చేస్తున్న కానిస్టేబుల్ కృష్ణయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించడం జరిగినది. దివంగత పోలీసు సిబ్బంది కుటుంబాల అవసరాలు తీర్చడం లో భాగంగా పోలీసు చేయూత పథకం ద్వారా కానిస్టేబుల్ క్రిష్ణయ్య కుటుంబ సభ్యులకు 2 లక్షల రూపాయల పోలీసు చేయూత పథకం చెక్కును ఎస్పీ నరసింహ ఐపిఎస్ మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఈరోజు కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు అందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుంది. కృష్ణయ్య కుటుంబాన్ని పోలీస్ శాఖ అన్ని విధాల ఆదుకుంటుందని ఎస్పి తెలిపినారు. చేయూత పథకం నిర్వహణకు జిల్లా పోలీసు సిబ్బంది ప్రతి నెల జీతం నుండి విరాళం అందిస్తున్నారు అని అభినందించారు, పోలీసు కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పీ లు రవీందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి గారు, కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజు భార్గవి, పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, వెల్ఫేర్ సాయిరాం, కుటుంబ సభ్యులు కిరణ్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తు ఆహ్వానం

తుంగతుర్తి . జూలై 15. ప్రభాతవార్త:

కేంద్రంలోని తెలంగాణ గురుకుల బాలుర పాఠశాల కళాశాలలో ఆరవ, 8వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్ల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వెంకటేశము తెలిపారు. ఈనెల 17 వరకు దరఖాస్తులను గురుకుల పాఠశాలలో అందించాలని కోరారు. ప్రవేశపక్ష మెరిట్ మార్కులు రిజర్వేషన్లో ఖాళీల ఆధారంగా సీట్లు భర్తీ చేయనున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ వసతి గృహాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆర్డీఓకు వినతి

*చౌటుప్పల్, జూలై 15 ప్రభాతవార్త*

ప్రభుత్వ గురుకుల పాఠశాలలు, కస్తూరిబాగాంధీ ఆశ్రమ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు మెరుగైన భోజనం, మౌళిక సదుపాయాలను కల్పించాలని కోరుతూ మంగళశారం డివైఎఫ్ఐ నాయకులు ఆర్డీఓ వెల్మ శేఖర్‌రెడ్డికి విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసతి గృహాల్లోని విద్యార్థుల సంఖ్యకు సరిపడ సిబ్బందిని కేటాయించాలన్నారు. తూప్రాన్‌పేటలోని బిసి వెల్ఫేర్ గురుకులంలో మృతి చెందిన బాలిక కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని, కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం



కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు ఎండి.ఖయ్యూం పాషా, యానాల రాజశేఖర్‌రెడ్డి, పల్లె మధుకృష్ణగౌడ్ తదితరులున్నారు.




## చౌటుప్పల్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

*చౌటుప్పల్, జూలై 15 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడం కోసం కృషి చేయడం జరుగుతుందని మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మున్సిపల్ కమీషనర్ గుత్తా వెంకటరాంరెడ్డిలు అన్నారు. స్థానిక 13వ వార్డు పరిధిలోని వెంకటరమణ కాలనీలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డు పనులను మంగళవారం వారు ప్రారంభించారు. ఈ సందరర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో అన్ని వార్డుల్లో మౌళిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సుర్వి నర్సింహా, మాజీ వార్డు సభ్యులు బత్తుల విప్లవ్‌కుమార్, మార్కెట్ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్లు బొడిగె బాలక్రిష్ణగౌడ్, అంతటి బాలరాజు, సందగళ్ల సతీష్, బొంగు జంగయ్యగౌడ్, పాక చిరంజీవి, మొగుదాల రమేష్‌గౌడ్, వర్కాల కుమార్, పస్తం గంగరాములు, తుర్పునూరి రవి, ఆంజనేయులు, గోపాల్, గోవింద్, వెంకటేశం, రమేష్, బాబు, గంగారం నాగేష్, మల్లేశం, శ్రీను తదితరులున్నారు.

## ఘనంగా గోపగోని సుజాత తృతీయ వర్ధంతి వేడుకలు

*చౌటుప్పల్, జూలై 15 ప్రభాతవార్త*



అమరవీరుల స్ఫూర్తితో ప్రజా పోరాటాలను నిర్వహిస్తామని, వారి త్యాగాలు ఎన్నటికీ వృదా కావని సిపిఎం మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ అన్నారు. సిపిఎం మున్సిపల్ కమిటీ సభ్యురాలు, మేజర్ పంచాయతీ మాజీ వార్డు సభ్యురాలు గోపగోని సుజాత తృతీయ వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆమె స్థూపానికి, చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. వార్డు సభ్యురాలిగా ఈ ప్రాంత ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఆమె ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. శాఖ కార్యదర్శి ఎండి.ఖయ్యూం పాషా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, సిపిఎం మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్‌గౌడ్, బండారు నర్సింహా, శ్రీను, బత్తుల దాసు, ఉష్కాగుల రమేష్‌గౌడ్, జటంగి క్రిష్ణ, బత్తుల విప్లవ్‌కుమార్, చింతకింది పాండు, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, బత్తుల రమేష్‌గౌడ్, ఎండి.కాసీం, మహేష్, గంట శేఖర్‌రెడ్డి తదితరులున్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల మంజూరు హర్షణీయం.

*నాగారం జూలై 15 ప్రభాత వార్త*



నాగారం మండలనికి ప్రభుత్వ కార్యాలయాలు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమని మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కడారు యాదవరెడ్డి అన్నారు.మంగళవారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల ఏర్పడి 9 సంవత్సరాలైన గత ప్రభుత్వం కిరాయి ఇండ్లలో ఇరుకు గదుల్లో పెట్టి ప్రజలను అధికారులను ఇబ్బందులకు గురిచేసినారు అని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి మండల పరిషత్ కార్యాలయం కు 4.కోట్లు తహసీల్దార్ కార్యాలయం కు 3:75 కోట్లు పోలీస్ స్టేషన్ కు 3:50 కోట్ల నిధులు మంజూరు చేయడం తో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు.ప్రభుత్వ కార్యాలయాలు మంజూరు విషయం లో స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ కృషి ఎంతో ఉంది అని అన్నారు. కాంగ్రెస్ పక్షాన, మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నము అని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు జాజుల వీరయ్య మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కడారు సోమయ్య గ్రామ శాఖ అధ్యక్షులు మంగదుడ్ల దశరథ వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పలపెల్లి మల్సూర్ కాంగ్రెస్ నాయకులు దున్నపోతుల చంద్ర శేఖర్ ఆకారపు కిష్టయ్య పేరం రాంబాబు మంగదుడ్ల లింగయ్య కడారు రమేష్ కొమ్ము యాకస్వామి చిప్పలపెల్లి శివ ఎలుక జయరాజు ఎలుక గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలుకు కాంగ్రెస్ లీగల్ సెల్ కృషి



*సూర్యాపేట టౌన్, జూలై 15, ప్రభాతవార్త*

:అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలుకు లీగల్ సెల్ కృషి చేస్తుందని టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రం తిరుమల గ్రాండ్ లో మంగళవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అహర్నిశలు పాటుపడుతుందని అన్నారు. సమాజానికి అండగా ఉంటూ హక్కుల పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు పౌరుల జీవనానికి ఇతోధికంగా దోహదపడుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎంతో సుదీర్ఘమైన చరిత్ర ఉందని లీగల్ సెల్ విభాగం ఐక్యతతో సంఘటితంగా టీం వర్కుతో కొత్త కమిటీలు ఏర్పాటు చేసుకునే దిశగా వెళ్లాలని ఆకాంక్షి ంచారు. న్యాయవాదుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. పేద ప్రజలకు న్యాయం అందేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర లీగల్ సెల్ వైస్ చైర్మన్ ఉమాశంకర్, రాష్ట్ర సెక్రటరీ మూమీన్ రోషన్, రాష్ట్ర కన్వీనర్ నిమ్మరబోయిన నవీన్, ఏ ఎల్ యు జిల్లా సెక్రెటరీ సీనపల్లి సోమేశ్వర్, మారపాక వెంకన్న, షఫీ ఉల్లా, బత్తిని వెంకటేశ్వర్లు, ఈశ్వర్ కుమార్, టేకులపల్లి శ్రీనివాసరావు, దోరేపల్లి రమేష్, కోనం రఘురామయ్య, పసల బాలరాజు, పత్తిపాక రాధాకృష్ణ, నవీన్, విజయ్, అనంతుల సందీప్ గౌడ్, కుంభం రణధీ, సైదులు గౌడ్, సుధాకర్, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతలా పండుగ

*మిర్యాలగూడ. జూలై 15 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలంలోని లావుడి తండ గ్రామంలో మంగళవారం శీతలభవాని పండుగ ను గిరిజనులు సంప్రదాయం గా జరుపుకున్నారు. వేడుకలలో భాగంగా ఏడుగురు అమ్మవార్లకు పూజలు చేసిన యువతులు గ్రామస్తులు బుట్టలను నెత్తిపై ఉంచి ఊరేగించారు. సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటల తో సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు లావుడి శ్రీహరి,ప్రకాష్,మంగత, సేవ,హా థిరామ్,భి చ్య,తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లను నాణ్యతా ప్రమాణాలతో నిర్మించుకోవాలి

*చౌటుప్పల్, జూలై 15 ప్రభాతవార్త*



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ త్వరిత గతిన పూర్తి చేయాలని జెడ్పీ సీఇఓ శోభారాణి అన్నారు. దండుమల్కాపురంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన అనంతరం ఇంకుడు గుంతల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మొక్కలను నాటిన ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను జాప్యం చేయకుండా వెంటనే ప్రారభించుకోవాలన్నారు. అధికారులు నిత్యం పర్యవేక్షించి నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సందీప్‌కుమార్, పంచాయతీరాజ్ ఇంజనీర్ హరీష్, పంచాయతీ కార్యదర్శి పాల్వాయి రమాదేవి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అత్తపురం భూపాల్‌రెడ్డి, ఐకెపి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ క్రాస్ రోడ్డులో తప్పిన పెను ప్రమాదం

*చౌటుప్పల్, జూలై 15 ప్రభాతవార్త*

చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం ఉదయం పెను ప్రమాదం తప్పింది. ఎస్ఐ యాదగిరి తెలిపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. చిట్యాల మండలం వెలిమినేడు నుంచి ప్యాసింజర్లతో ఆటో పట్టణంలోని అమ్మా.నాన్న అనాధ ఆశ్రమానికి వస్తుంది. వలిగొండ క్రాస్ రోడ్డు వద్దకు రాగానే విజయవాడ నుంచి హైద్రాబాద్ వైపు వెళ్తున్న కారు టిజి 05ఎ 2969 డ్రైవర్ అతి వేగంగా వచ్చి ఆటోను వెనుక నుంచి ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో ఆటో ఫల్టీ పడి ముందు వెళ్తున్న మోటార్ సైకిల్‌పై పడిపోయింది. దీంతో మోటార్ సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తి కాలు విరుగగా, ఆటోలో ప్రయాణిస్తున్న ఐదురుగు ప్రయాణికులకు గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండటంతో ఊపిరి పీల్చుకున్నారు. శక్తి కోటప్ప ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

## ప్రభుత్వ భూములను సేద్యం చేసుకునే రైతులకు పట్టాలు ఇవ్వాలి

*బీబీనగర్, జూలై 15ప్రభాతవార్త:*

ప్ర:ప్రభుత్వం భూ పంపిణీ నిషేధాన్ని ఎత్తివేసి ప్రభుత్వ భూములను సేద్యం చేసే రైతులకు పట్టాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నరసింహ్మా డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పి ఆర్ జి ఫంక్షన్ హాల్ లో మంగళవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాల్గొని కొండమడుగు నరసింహ్మా మాట్లాడుతూ జిల్లాలోని ఐదు మండలాలలో మూడు పట్టణాలలో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధాన్ని ఎత్తివేయాలని అన్నారు. హెచ్ఎండిఏ పరిధి పేరుతో ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చౌటుప్పల్ పోచంపల్లి బీబీనగర్ బొమ్మలరామారం భువనగిరి మండలాల్లో భూ పంపిన నిషేధాన్ని పెట్టడం వల్ల అప్పటికే అనేకమంది పేదలు ప్రభుత్వ భూములను సిద్ధం చేసుకుంటున్నారని అన్నారు. నాటి నుండి నీటి వరకు ఎన్ని దరఖాస్తులు పెట్టుకున్న ఎవరు కూడా సమస్యలను పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్నా వారందరికీ వెంటనే పాసుబుక్కులు ఇవ్వాలని డిమాండ్



చేశారు. ఈనెల 23, 24 తేదీల్లో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మిగులు భూములు పేదలకు పంచి పట్టా సర్టిఫికెట్ ఇవ్వాలని గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని కోరుతూ చేపట్టబోయే ఉద్యమాన్ని గురించి తెలిపారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి. నాగయ్య, ఆర్. వెంకట్రాములు పాల్గొంటున్నారని తెలియజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల్ల పెంటయ్య, గంగాదేవి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జూకంటి పౌలు, జిల్లా సహాయ కార్యదర్శి సిరిపంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ బాలయ్య, బొయ యాదయ్య, దొడ్డి బిక్షపతి, కొండపురం యాదగిరి, బొడ్డు కిషన్, మెతుకు అంజయ్య, గాడి శ్రీనివాస్,మానే సాలయ్య, ప్రసాదం విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## వెల్లంకి గ్రామపంచాయతీ ని సందర్శించిన సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ టీం

*రామన్నపేట, జూలై 15 ప్రభాతవార్త*

మండలంలోని వెల్లంకి గ్రామాన్ని మంగళవారం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ టీం (తమిళనాడు కు చెందిన ప్రభుత్వ అధికారుల బృందం) సందర్శించారు. గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయాన్ని రైతు వేదిక, గ్రంథాలయం, పల్లె ప్రకృతి వనం, నర్సరీ, పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతి గదిలో ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న విధానాలను వారు పరిశీలించడమే కాకుండా, పాఠశాలలో వర్తిస్తుందా భోజనాన్ని రుచి చూసి నాణ్యతను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు గుడ్ గవర్నెన్స్ టీం ప్రతినిధి అనిల్ మాట్లాడుతూ ప్రభుత్వం అను పథకాల అమలు ప్రజలు వీటిని వినియోగించుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్



పంచాయతీ అధికారి ప్రతాప్ నాయక్, ఎంపీడీవో రాములు, ఎంపీ ఓ రఫూఫ్ ఆలీ, గ్రామ ప్రత్యేక అధికారి ఆశిష్ రాఘువ, ఎ.పీ .ఓ వెంకన్న, టెక్నికల్ అసిస్టెంట్ సుచరిత, పంచాయతీ కార్యదర్శి మోహన్, గ్రామపంచాయతీ సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాతృ మరణాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

*భువనగిరి, జులై 15 ప్రభాతవార్త:*




జిల్లాలో మాతృ మరణాలు జరగకుండా గర్భిణీ ల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి తగు సూచనలు, సలహాలు, చికిత్స అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ని ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాతృ మరణాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలోఅయన పాల్గొని సమీక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాతృ మరణాలు సంభవించకుండా గర్భిణీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.గర్భిణీ ల ( జనన పూర్వ సంరక్షణ సేవలు) మెరుగుపరచాలని, గర్భిణీ ల ఆరోగ్యం పై ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఫాలో అప్ చేయాలన్నారు హై రిస్క్ గర్భిణీ లను గుర్తించి వారి వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. జిల్లాలో జరిగిన 52 మాతృ మరణాలపై సమీక్ష జరిపారు..జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు , సిబ్బంది గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సరైన సమయంలో చికిత్సలు అందించి ,ఇకముందు మాతృమరణాలు జరగకుండా చూడాలని ఆదేశించారు. గర్భిణీ లకు సకాలంలో వ్యాక్సినేషన్ కూడా నిర్వహించాలని కోరారు.ఏఎన్ఎం, ఆశా లు గృహ సందర్శన చేసి గర్భిణీ ల నమోదు సకాలంలో చేసి వారికి వ్యాక్సినేషన్, మాత్రలు, చికిత్సలు అందించాలని ఆదేశించారు. హై రిస్క్ కేసులను సకాలంలో గుర్తించి గర్భిణి సమయంలో , కాన్పు సమయంలో ఇబ్బంది కలగకుండా తల్లి బిడ్డ క్షేమంగా ఉండేటట్టు వైద్య సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. అవసరమైతే కాన్పు కోసం రిఫరల్ ఆసుపత్రికి పంపాలని సూచించారు. యూపీహెచ్ సి లో గల సిబ్బంది మెడికల్ ఆఫీసర్లు, సూపర్ వైజర్లు,, ఏఎన్ఎం,ఆశా వర్కర్లు గర్భవతుల ఆరోగ్య స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకొని తగు సూచనలు, సలహాలు , చికిత్స అందించాలని కోరారు. స్త్రీ,వైద్య నిపుణులు కవిత, నిర్మల,.... గర్భవతులకు అందిస్తున్న ప్రసవానికి ముందు, ప్రసవానంతర సేవల గురించి సూపర్ వైజర్లకు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లకు, వివరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా,,మనోహర్ , స్త్రీ వైద్య నిపుణులు (గైనకాలజిస్టులు) డాక్టర్ నిర్మల, డాక్టర్ కవిత, పిల్లల వైద్య నిపుణులు డా,, కరణ్ రెడ్డి, డా,, మోహన్, మత్తు వైద్య నిపుణులు డాక్టర్ రెహమాన్, డిప్యూటీ వైద్య శాఖ అధికారి యశోద, డా,, శిల్పిని, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రామకృష్ణ రావు, పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుకు దరఖాస్తు చేసుకోవాలి

*తిరుమలగిరి జులై 15 ప్రభాతవార్త*

నమ్మకమైన నీటి వసతి ఉండి ఆయిల్ పామ్ సాగు చేయాలనుకునే రైతులు దరఖాస్తు చేసుకోవాలని పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ జూనియర్ మేనేజర్ వి శశి కుమార్ కోరారు. మంగళవారం మండలం లోని మాలిపురం గ్రామం లో సాగు అవుతున్న ఆయిల్ పామ్ తోటలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్ ఎం ఈ ఓ ఓ పి పథకం ను 201920 నుండి ఈ పథకం ద్వారా ఆయిల్ పామ్ సాగు ను ప్రోత్స హించేందుకు రైతులకు రాయుతి లు అందిస్తున్నారని 202526 ఆర్థిక సంవత్సరం తో పథకం కాలం పూర్తి అవుకాశం ఉందన్నారు. ఆయిల్ పామ్ సాగు చేయాలనుకునే రైతులు త్వరగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ పథకం లో భాగంగా ఉద్యాన శాఖ ద్వారా రైతులకు మొక్కలు, డ్రిప్ కు సబ్సిడీ, తోట యాజమాన్యం, అంతర పంటల సాగుకు ఎకరానికి 4200/ చొప్పున నాలుగు సంవత్సరాలకు 16800/రైతుల అకౌంట్ లో జామచేస్తున్నారని చెప్పారు. ఒక ఎకరానికి రైతు కు 50918/ రూపాయల రాయుతి అందజేస్తామని రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు, నాగరాజు, రైతు ఏడుదొడ్ల మధుసూదన్ రెడ్డి ఉన్నారు.



## మేము సైతం. నిరుపేదల సేవలో పింగల్ అన్న సేవాదళ్

*బీబీనగర్, జూలై 15 ప్రభాతవార్త:*



పింగల్ అన్న సేవాదళ్ సంస్థ నిరుపేదల సేవలో మేము సైతం ఎల్లప్పుడూ అంటూ.. పింగల్అన్న సేవాదళ్ సంస్థ మండల వ్యాప్తంగా నిరుపేదలకు సేవలందిస్తూ తమ సేవలను విస్తృత పరుస్తున్నారు. మండల వ్యాప్తంగా నిరుపేదలు ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తే మా వంతు సేవలు అందిస్తామని సేవాదళ్ సంస్థ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్ అధ్యక్షులు ఎండి మోహిన్ లు తెలిపారు. బీబీనగర్ పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన నల్ల పండు తల్లి నల్ల మైసమ్మ ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి కుటుంబాన్ని మంగళవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పింగల్ అన్న సేవాదళ్ నిత్యవసర సరుకులను సహాయంగా అందజేశారు . ఈ కార్యక్రమంలో సేవాదళ్ సభ్యులు తుమ్మల నరసింహారెడ్డి, ఎలుగల నరేందర్, కాసుల అజయ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

*భువనగిరి ,జులై 15 ప్రభాతవార్త:*



రెవెన్యూ సదస్సు ల్లో వచ్చిన దరఖాస్తు లను అతి త్వరగా పరిష్కరించాలని సి సి ఎల్ ఎ కమిషనర్ లోకేష్ కుమార్ అన్నారు.మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్ ( రెవెన్యూ )లతో సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్ రెవెన్యూ సదస్సు లలో వచ్చిన దరఖాస్తు ల పురోగతి పైన సమీక్షి ంచారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. రెవెన్యూ సదస్సు లలో వచ్చిన దరఖాస్తు లకు సంబందించిన క్షేత్ర స్థాయి విచారణ త్వరగా పూర్తి చేయాలన్నారు.కావలిసిన సిబ్బంది ని నియమించుకొని యుద్ధ ప్రాతిపదికన దరఖాస్తు లను పరిష్కరించాలన్నారు. సాధ్యమైనంత వరకు అన్ని దరఖాస్తులను పరిష్కారం అయ్యే విధంగా చూడాలన్నారు. అలాగే దరఖాస్తుదారులకు సరైన సమాచారం అందించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవిన్యూ అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి, సంబంధిత తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సిపి సుధీర్ బాబు

*బీబీనగర్, జులై 15 ప్రభాతవార్త*



:యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ పోలీస్ స్టేషన్ ను మంగళవారం రాచకొండ సిపి జి. సుధీర్ బాబు భువనగిరి ఏసిపి కె. రాహుల్ రెడ్డి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పనితీరును సమీక్షి ంచారు. సిబ్బందితో వివరాలను అడిగి తెలుసుకున్నారు. సత్వర సేవలపై, ప్రజా స్నేహపూర్వక పోలీసింగ్ యొక్క ప్రాధాన్యతపై సిబ్బందికి పలు సూచనలు సలహాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐ ఎం. ప్రభాకర్ రెడ్డి, ఎస్సై రమేష్ లు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి




*భువనగిరి, జూలై 15 ప్రభాతవార్త :*

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించాలని, వాళ్ళను మంచిగా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, మైనార్టీ సంక్షేమ, సాంఘిక సంక్షేమ, మహాత్మా జ్యోతిభా పూలే, కస్తూరిభా, గిరిజన సంక్షేమవసతి గృహాల ప్రిన్సిపాల్, స్పెషల్ ఆఫీసర్స్, కేర్ టేకర్ ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. హాస్టల్లో చదివే విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం హాస్టల్స్ లో చదివే విద్యార్థుల సంఖ్య బాగా పెరిగిందని, రెసిడెన్షియల్ స్కూల్ మీద బాగా నమ్మకం పెరిగిందన్నారు. చదువుకోడానికి ఎంతో నమ్మకంతో సూదూర ప్రాంతాల నుండి వస్తున్న విద్యార్థులకు హాస్టల్ పరిసర ప్రాంతాలు అలవాటు పడే వరకు విద్యార్థుల పట్ల ప్రిన్సిపల్స్ శ్రద్ధ పెట్టాలన్నారు. విద్యార్థుల యొక్క మానసిక పరిస్థితులను తెలుసుకొని, అలాంటి పిల్లలకు కౌన్సిలింగ్ ఇస్తూ వారి పై శ్రద్ధ పెట్టి వారి బాగోగులు చూసుకోవాలన్నారు . విద్యార్థులకు ఎలాంటి అసౌర్యం కలుగకుండా పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యాబోధన చేయాలని తెలిపారు. మౌలిక వసతులు ఎప్పటికప్పుడు ఎలా ఉన్నాయో చూసుకోవాలి అన్నారు. చిన్న చిన్న రిపేర్ ఉంటే వెంటనే చేయించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఆర్ బి ఎస్ కే టీమ్స్ హాస్టల్ ను సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ సకల సౌకర్యాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. వంటశాలను ఎప్పుడు కప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వంట చేసేటప్పుడు వంట మీద ఫోకస్ పెట్టి నాణ్యమైన సరుకులు మాత్రమే ఉపయోగించాలన్నారు. విద్యార్థుల వసతి గదులు, పడకలు, మూత్రశాలలు, శౌచాలయాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తుండాలన్నారు.. నూతన మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులు పౌష్టికాహారం అందించాలని, వంట చేసే సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులు మాత్రమే వినియోగించాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని, ప్రతి రోజు వసతి గదులు, వంటశాల, మూత్రశాలలు, పరిసరాలను శుభ్రపరచాలని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి ఓ లు, విద్యా రాణి ,స్వప్న, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య , జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి శ్యామ్ సుందర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, వివిధ హాస్టల్ ప్రిన్సిపల్స్, స్పెషల్ ఆఫీసర్స్, కేర్ టేకర్ లు సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలకు రాగిపిండి రాక..విద్యార్థులకు జావ లేక

### ఈ విద్యాసంవత్సరం అమలుకు నోచుకోని రాగి పిండి, బెల్లం పంపిణీ



**చిట్యాల రూరల్, జూలై 15, ప్రభాతవార్త :** విద్యార్థుల ఆకలి తీర్చడమే కాకుండా, ఉదయం వేళ పోషక విలువలతో కూడిన ఆహారం అందించి ఆరోగ్యాన్ని పటిష్టం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీ సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో 202324 విద్యా సంవత్సరంలో రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. రాగి పిండి, తాటి బెల్లం కలిపి మరగబెట్టిన ఈ జావను, ఉదయాన్నే బడికి వచ్చే విద్యార్థులకు ఆహారంగా అందించారు. ఏప్రిల్ 2025 వరకూ ఈ కార్యక్రమం విజయవంతంగా అమలైనప్పటికీ, ప్రస్తుత విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ ఈ పథకం అమలుకు నోచుకోలేకపోయింది. ప్రభుత్వం నుంచి సరఫరా కావాల్సిన రాగిపిండి, బెల్లం ఇంకా పాఠశాలలలోకి రాకపోవడం వల్ల విద్యార్థులు రాగిజావ రుచి మరచిపోతున్నారు.

### పథకం కొనసాగిస్తేనే విద్యార్థులకు లబ్ధి...

మండల వ్యాప్తంగా 38 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు సుమారు 2229 మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు. వీరికి ప్రతిరోజూ మధ్యాహ్న భోజనంతో పాటు, వారానికి మూడుసార్లు గుడ్డు, మిగతా మూడు రోజులు ఉదయం వేళ రాగి జావను అందించేవారు. ఒక్కో విద్యార్థికి రోజుకు 10 గ్రాముల రాగిపిండి, తాటి బెల్లం కలిపి మరగబెట్టిన జావ అందించడం ద్వారా ఆకలిని తీరుస్తూ, శక్తిని కలిగించే పోషకాహారం అందించేవారు. ఇది పిల్లల ఆరోగ్య వికాసానికి ఎంతగానో దోహదపడేదని వైద్య నిపుణులు సైతం చెబుతున్నారు. రాగి జావ ప్రోటీన్లు, ఐరన్, కాల్షియం వంటి ముఖ్య పోషక విలువలు కలిగి ఉండటం వల్ల విద్యార్థులు చురుకుగా ఉండే అవకాశం పెరుగుతుంది. అయితే, ప్రస్తుతం ఈ పంపిణీ ఆగిపోయిన నేపథ్యంలో దూర ప్రాంతాల నుండి బడికి వస్తున్న విద్యార్థులు ఖాళీ కడుపుతో తరగతుల్లో కూర్చోవలసిన పరిస్థితి ఎదురవుతోంది.

గ్రామీణ ప్రాంతాల్లోని తల్లిదండ్రులు ప్రాతఃకాలమే వ్యవసాయ కూలీ పనులకు వెళ్లిపోతారు. దీంతో విద్యార్థులు బడికి వెళ్లే సమయానికి ఇంట్లో వంట అవ్వకపోవడం, బడిలో కూడా జావ అందకపోవడం వల్ల విద్యార్థులు ఆకలితో బలహీనంగా మారు తున్నారు. కొందరు విద్యార్థులు ఉదయం ఆకలితో బడికి రావడానికి కూడా ఆలస్యం చేస్తుండటం, చదువుపై మక్కువ తగ్గడం వంటి ప్రభావాలు కనిపిస్తున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో విద్యార్థులకు ఉపయోగపడే మంచి కార్యక్రమాన్ని ప్రభుత్వం తిరిగి ప్రారంభించాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేస్తున్నారు.

### సరఫరా కాగానే పంపిణీ ప్రారంభిస్తాం

**పానుగోత్ సైదానాయక్, మండల విద్యాధికారి, చిట్యాల**

ప్రభుత్వం శ్రీ సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండేళ్ల క్రితం ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేసిన రాగి జావ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఎంతగానో ఉపయోగపడింది. అయితే ఈ విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు రాగిపిండి, తాటి బెల్లం సరఫరా జరగలేదు. అలాగే ప్రభుత్వం నుండి ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టమైన మార్గదర్శకాలు కూడా అందలేదు. సరఫరా అందిన వెంటనే అన్ని పాఠశాలల్లో పంపిణీ పునఃప్రారంభం కోసం చర్యలు తీసుకుంటామన్నారు.

# కవితపై తీన్మార్ విమర్శలు వెనక్కి తీసుకోవాలి

*కట్టంగూర్, జూలై 15, ప్రభాతవార్త,*

తీన్మార్ మల్లన్న భారత జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితని విమర్శించిన తీరును వెంటనే వెనక్కి తీసుకొని బే షరతుగా క్షమాపణ చెప్పాలని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బిసి డెవలప్మెంట్ ఫెడరేషన్ యూత్ రాష్ట్ర అధ్యక్షులు, యునైటెడ్ పూలే ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ గుండాల మల్లేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం కట్టంగూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న గతంలో మా బీసీల మీద నువ్వు అనుచిత వఖ్యలు చేసినప్పుడు మేము రాష్ట్ర వ్యాప్తంగా నిన్ను అడ్డుకొని ఎక్కడ ఏ జిల్లాలోకూడ తిరగనియ్యలేదు. వెంటనే నువ్వు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మా బీసీల కోసం బడుగు బల హీన వర్గాల కోసం స్థానిక సంస్థలలో 42శాతం రిజర్వేషన్ కోసం మాబీసీల కోసం పోరాడుతున్నటువంటి కవితను నువ్వు కావాలని ఒకరికి తొత్తుగా మారి విమర్శించడం ఒక మహిళఅని చూడకుండా అసభ్య పదజాలంతో మాట్లాడడం నీకు ఓటు వేసిన యువత తలదించుకుంటున్నదన్నారు.



# అధికారులకు వినతి పత్రం అందిస్తున్న సిపిఐ నాయకులుకొత్త పింఛన్లు ఇవ్వాలంటూ ధర్నా

*గరిడేపల్లి, జూలై 15, ప్రభాతవార్త :*



అసెంబ్లీ ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పింఛన్లు మంజూరు చేయాలని మండల సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం కొత్త పింఛన్లు మంజూరు చేయడమే కాకుండా ఉన్న ఆసరా పింఛలను పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. ఇప్పటివరకు కొత్తగా ఒక పెన్షన్ కూడా మంజూరు చేయలేదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అర్హులైన అందరికీ కొత్తగా పింఛన్లు మంజూరు చేయాలని ఆయన కోరారు. అధికారంలోకి రాగానే వృద్ధాప్య వితంతు పింఛన్లు గతంలో అందిస్తున్న 2 వేలకు బదులుగా 4 వేల రూపాయలు అందిస్తామని వికలాంగులకి గతంలో ఇస్తున్న 4 వేలకు బదులు 6 వేలు పింఛను ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అమలు చేయడం లేదని అన్నారు. కొత్త పింఛన్లు ఇవ్వకుండా పాత పింఛన్ లబ్ధిదారులకు పెంచుతామన్న పైసలు పెంచకుండా ప్రభుత్వం జాప్యం చేయటం సరైంది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తనిచ్చిన మాటకు కట్టుబడి వెంటనే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకులు త్రిపురం సుధాకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజన్ రెడ్డి, పోకల ఆంజనేయులు, ప్రధాని సైదులు, కుందూరు వెంకటరెడ్డి, ఈశ్వర చారి, నరసింహా చారి, పందిరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి

## పి ఆర్ టి యు టి ఎస్ నిరంతరం కృషి.

*హాలియా ప్రభాతవార్త జూలై 15.*



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పి ఆర్ టి యు టి ఎస్ నిరంతరం కృషి చేస్తున్నదని నల్లగొండ జిల్లా పి ఆర్ టి యు టి ఎస్ ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి అన్నారు. మంగళవారం అనుముల మండల పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో మండలం లోని చింతగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం యాచారం, మారేపల్లి, పులి మామిడి, కొత్తపల్లి, చల్మారెడ్డి గూడెం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో అనుముల, నాయుడు పాలెం, ఇబ్రాహీంపేట, శ్రీనాథపురం, పాలెం, రత్న తిరుపతి, ప్రాథమిక పాఠశాలల్లో ముమ్మరంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ అనుముల మండల అధ్యక్షులు మంచికంటి మధు, ప్రధాన కార్యదర్శి చెన్ను వెంకటరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కొల్లు శ్రీనివాస్ రెడ్డి, ,మందా సైదులు రావు గౌతమ్, నామిరెడ్డి వెంకటరెడ్డి, పెనుగొండ సుబ్బారావు, వేమారెడ్డి , సాజిద్, ప్రకాశ్, అహ్మద్, మేగావత్ లోక్ నాథ్, వద్య్య నోవా, శివప్రసాద్, కుంచం హరివర్ధన్, చల్లా వెంకటరెడ్డి, జంగాల సైదులు, ముజీబ్ భాయ్, తదితరులు పాల్గొన్నారు